జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


కృష్ణ | సోమవారం 25 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 151 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం

# ఫిక్స్?







### ఏపీ, తెలంగాణ నేతలకు జాక్‌పాట్..!

### 20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..

- కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి చేరుకుంటున్న వేళ..
- అటు కేబినెట్ ప్రక్షాళన, ఇటు దేశవ్యాప్తంగా భారీ ఉత్సవాలకు బీజేపీ అధిష్ఠానం పక్కా ప్లాన్ రెడీ
- ముఖ్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీనియర్లకు, అలాగే ఏపీ, బీహార్‌లోని మిత్రపక్షాలకు ఈ పునర్వ్యవస్థీకరణలో సముచిత స్థానం దక్కబోతున్నట్లు సమాచారం.
- ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు
- పభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు
- కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని..

2

*ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.*



### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి



ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్

### రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

## మహిళల భద్రత కోసం

# అభయ-భవిత

- 3 లక్షల మందికి స్వీయ రక్షణపై శిక్షణ
- మహిళలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా అభయ-భవిత కార్యక్రమం
- స్వీయ రక్షణపై మహిళలు, చిన్నారులకు అవగాహన కార్యక్రమాలు
- 200 మంది వాలంటీర్ల ద్వారా ఆరు రాష్ట్రాల్లో కార్యక్రమాల నిర్వహణ



**అమరావతి**

సమాజంలో మహిళలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా అభయ -భవిత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాల్లో మూడు లక్షల మంది బాలికలు, యువతులను అఘాయిత్యాల నుంచి స్వీయ రక్షణ పొందేలా అభయ ఫౌండేషన్ ద్వారా చైతన్య పరిచారు. దాదాపు ఇరవై ఏళ్లుగా అభయ ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది యువతకి ఉపాధి కల్పించింది. దక్షిణ భారతదేశంలోని పాఠశాలల్లో రెండేళ్లుగా చిన్నారులకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించే - మిగతా3లో




## ఎబోలా ప్రభావంతో అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

- ప్రధాన ఎయిర్‌పోర్టులపై తీవ్ర నిఘా
- ఎబోలా వైరస్ వ్యాప్తిపై అప్రమత్తమైన ప్రభుత్వం
- కాంగో, ఉగాండా, సూడాన్ నుంచి వచ్చేవారికి వైద్యపరీక్షలు చేయాలని నిర్ణయం
- ప్రధాన విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి
- అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు

## వాణిజ్య కోర్టుల ఆర్థిక పరిమితిపై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలి

- కమర్షియల్ కోర్టుల ఆర్థిక పరిమితి పై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలన్న హైకోర్టు
- గతంలో జారీ చేసిన జీవో 609 ప్రకారం వాణిజ్య కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విస్తృత ధర్మాసనం




**అమరావతి**

వాణిజ్య కోర్టుల సవరణ చట్టంలోని సెక్షన్ 3(1ఎ)కి అనుగుణంగా వాణిజ్య సంబంధ వివాదాలను పరిష్కరించేటువంటి వాణిజ్య కోర్టుల ఏర్పాటు అదే విధంగా వాటి ఆర్థిక పరిమితి విచారణ పరిధిని నిర్ణయిస్తూ ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ఈ అంశంపై న్యాయమూర్తులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరి, జస్టిస్ బట్టు దేవానంద్‌తో కూడిన విస్తృత ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. విచారణ అనంతరం ఈ నెల 18న ఈ మేరకు తీర్పు వెలువడింది. కానీ విస్తృత ధర్మాసనంలో జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ దేవానంద్‌ల తీర్పులోని కొన్ని అంశాలతో జస్టిస్ తిల్హరి విభేదిస్తూ ప్రత్యేకంగా తీర్పు ఇచ్చారు. దాంతో వాణిజ్య కోర్టుల సవరణ చట్టం 2018 మే 3న అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం - మిగతా3లో

## లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు

- నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్-యూజీ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్



# కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్?



మోదీ 3.0 ప్రభుత్వం మరో కొన్ని రోజుల్లో రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకోనుంది. ఈ కీలక మైలురాయిని పురస్కరించుకుని కేంద్రమంత్రివర్గంలో భారీ మార్పులు, చేర్పులకు అంతర్గతంగా చకచకా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని.. మంత్రులు, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. దేశ పురోభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనిక క్రమశిక్షణతో పని చేయాలని, ప్రజాధనాన్ని వీలైనంతగా పొదుపు చేయాలని స్పష్టం చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థ పనితీరు మారాలని, వికసిత భారత్ లక్ష్యం కోసం రంగాల వారీగా దూసుకుపోవాలని మోదీ పిలుపునిచ్చారు.

**20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..**

ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.

**ఏడు రాష్ట్రాల ఎన్నికలే టార్గెట్..**

రాబోయే 2027 నాటికి దేశంలోని ఏడు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి నెలల్లోనే ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాలకు.. అలాగే ఈ ఏడాది నవంబర్-డిసెంబర్‌లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలను బీజేపీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుండటంతో ఆయా రాష్ట్రాల నుంచి గెలిచిన నేతలకు కేంద్ర కేబినెట్‌లో సముచిత స్థానం దక్కనుంది. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలనే వ్యూహంలో భాగంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా కొందరు కీలక నేతలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

**పార్టీ లైన్‌లో సంస్థాగత మార్పులు..**

జూన్ 9 నాటికి మోదీ ప్రభుత్వం కేంద్రంలో 12 ఏళ్ల సుదీర్ఘ పాలనను పూర్తి చేసుకోనుంది. ఈ లోపే బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ తన నూతన కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమైంది. అలాగే యూపీలో కొత్తగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి కూడా తన కొత్త టీమ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గం నుండి ఉద్వాసనకు గురయ్యే సీనియర్ నేతలను జాతీయ స్థాయిలో నితిన్ నవీన్ టీమ్‌లోకి తీసుకునే చాన్స్ ఉంది. దీనివల్ల ప్రభుత్వంలో బాధ్యతలు తగ్గినా.. పార్టీ పరంగా వారికి తగిన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బీజేపీ భావిస్తోంది. అలాగే మోదీ 3.0 లో ఉన్న మిత్రపక్షాల సూచనల మేరకు కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి మిత్రపక్షాల నేతలకు కేబినెట్‌లో మరికొన్ని కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయి.

**12 ఏళ్ల పాలన.. దేశవ్యాప్తంగా బీజేపీ భారీ ఉత్సవాలు..**

కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూన్ 5 నుంచి 21 వరకు "12 ఏళ్ల విశ్వాసం-వికాసం-జన సంక్షేమం" పేరిట దేశవ్యాప్తంగా భారీ ఎత్తున వేడుకలు నిర్వహించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాష్ట్రాల అధ్యక్షులను ఆదేశించారు. జూన్ 8, 9 తేదీల్లో ఢిల్లీలో భారీ మీడియా సంవాద్ కార్యక్రమం, జూన్ 11, 12 తేదీల్లో ఎన్డీయే ముఖ్యమంత్రులు, మంత్రుల ప్రత్యేక సమావేశం జరగనుంది. ప్రత్యేక జనసంపర్క ప్రచారంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక రోజంతా గడపనున్నారు. మూడు రోజుల పాటు జన సంక్షేమ శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపడతారు. జూన్ 5న అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి మండలంలో భారీగా నిర్వహించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న ఇంధన సంక్షేమ పరిస్థితుల దృష్ట్యా నేతలు వ్యక్తిగత కాన్వాయ్‌లు కాకుండా కార్ పూలింగ్ లేదా ప్రజా రవాణాను వాడాలని అధిష్ఠానం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అలాగే కేవలం స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. "రక్షణ, భద్రతా సహకారం విషయానికి వస్తే, 10 ఏళ్ల ప్రధాన రక్షణ భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ఇటీవల పునరుద్ధరించాం. సమగ్రమైన జలాంతర్గత డొమైన్ అవగాహన రోడ్‌మ్యాప్‌పై కూడా సంతకాలు జరిగాయి. రక్షణ రంగంలో ముందుకు సాగే క్రమంలో 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని, ఇటీవలి సంఘర్షణల నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన ప్రాముఖ్యంపై చర్చించాము. ఆర్థిక రంగంలో పరస్పర, ఉభయ ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందం తుది ముసాయిదాను త్వరగా ఖరారు చేయడంపైనా మాట్లాడాము. 2025 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. ఇటీవల మా బృందం వాషింగ్టన్‌లో పర్యటించగా, త్వరలోనే అమెరికన్ బృందం భారత్?ను సందర్శిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ రోజు మేము ఇంధన సమస్యలపై కొంత సమయం చర్చించాము. 140 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చడం మా ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. వారికి ఇంధనం అందుబాటులో సరసమైన ధరలకు లభించేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. అందువల్ల, ఇటీవలి నెలల్లో మన ఇంధన వాణిజ్యం విస్తరించడాన్ని స్వాగతిస్తున్నాము."

**గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించాం: రూబియో**

భారత్‌లో పర్యటించడం గర్వకారణమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నడుస్తాయని, రెండూ ఉగ్రవాదబాధిత దేశాలేనని చెప్పారు. ఇరుదేశాలు వ్యూహాత్మక భాగస్వాములని అన్నారు. గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించామని వివరించారు. అమెరికా- భారత్ సంబంధాలు బలపడుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాముల్లో భారత్? ఒకటిగా ఉందని చెప్పారు. ఈ రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధం సంప్రదాయ దౌత్య సంబంధాలకు అతీతమైనదని అభిప్రాయపడ్డారు. "మా వాణిజ్య ప్రతినిధి త్వరలోనే భారత్?కు వస్తారు. గత వారం భారతీయ ప్రతినిధి బృందం అమెరికాను సందర్శించింది. మేము అద్భుతమైన పురోగతిని సాధించాము. అమెరికా, భారత్? మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం సుదీర్ఘకాలం నిలిచి ఉండేలా, ఇరు పక్షాలకూ ప్రయోజనకరంగా సుస్థిరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా, మేము అనేక ఇతర రంగాల్లో కూడా మా సహకారాన్ని కొనసాగిస్తున్నాం. ఉదాహరణకు మా విదేశాంగ శాఖ ప్రతిపాదనను వెలువరించినప్పుడు దానికి మద్దతుగా చేరిన తొలి దేశాల్లో భారతదేశం ఒకటి." అని మార్కో రూబియో అన్నారు. మరోవైపు ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు మార్కో రూబియో. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి మరికొన్నిగంటల్లోనే ప్రపంచానికి ఒక 'శుభవార్త' అందే అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశంపై ట్రంప్ ప్రకటన చేస్తారని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదనేది తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆధిపత్యాన్ని తప్పుపట్టారు. "ఇరాన్ పరిస్థితిపై, ఈ రోజు కాస్త ఆలస్యంగా ఈ అంశంపై మరికొన్ని వార్తలు వస్తాయని నేను భావిస్తున్నాను. దీనిపై మరిన్ని ప్రకటనలు చేయడానికి నేను అధ్యక్షుడు ట్రంప్‌కే వదిలేస్తున్నాను. కొంత పురోగతి సాధించాం. అది పూర్తిగా కాకపోయినా గణనీయమైన పురోగతి అని అనుకుంటున్నా. ఇక్కడ అంతిమ లక్ష్యం ఏంటంటే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు. అమెరికా అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఇరాన్ కచ్చితంగా అణ్వాయుధాన్ని కలిగి ఉండదని ట్రంప్ దీనిపై స్పష్టంగా ఉన్నారు. మరొక సమస్య హర్మూజ్ జలసంధికి సంబంధించింది. ఇది అంతర్జాతీయ జలమార్గం. దీనిపై ఇరాన్‌కు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవు. వారు ఒక అంతర్జాతీయ జలమార్గాన్ని ఉపయోగించే వాణిజ్య నౌకలను నాశనం చేస్తామని బెదిరిస్తున్నారు. ట్రంప్ ప్రాధాన్యత ఏంటంటే, ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక దౌత్యపరమైన మార్గాన్ని కనుగొనడం. అధ్యక్షుడి ప్రాధాన్యం ఎప్పుడూ అదే విధంగా ఉంటుంది." అని మార్కో రూబియో అన్నారు.

## ఫాల్టా అసెంబ్లీ రీపోలింగ్.. బీజేపీ విజయం.. అభిషేక్ బెనర్జీ విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లో మిగిలి ఉన్న మరో అసెంబ్లీ సీటును కూడా బీజేపీ దక్కించుకుంది. ఫాల్టా అసెంబ్లీ సీటుకు జరిగిన రీపోలింగ్‌లో బీజేపీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి దేవాన్శు పాండా 1,09,021 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇది గతంలో టీఎంసీ కంచుకోట కావడం విశేషం. 2011 నుంచి ఇక్కడ వరుసగా టీఎంసీ గెలుస్తూ వచ్చింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ అభ్యర్థి పోటీకి ముందే ఎన్నికనుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి దేవాన్శుకు1,49,666 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత సీపీఎం అభ్యర్థి శంభు కుమ్లికి 40,645 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దర్ రజాక్ మొల్లాకు 10,084 ఓట్లు పోలయ్యాయి. అయితే, టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించినప్పటికీ.. ఆయనకు 7,783 ఓట్లు రావడం విశేషం. ఈ ఫలితంపై పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి స్పందించారు. ఈ ఫలితం స్వేచ్ఛాయుతంగా జరిగిన ఎన్నికలకు నిదర్శనం అన్నారు. ఫాల్టా నియోజకవర్గానికి ఏప్రిల్ 29నే మిగతా అసెంబ్లీలతో కలిసి ఎన్నిక జరిగింది. కానీ, అక్కడ తీవ్ర ఘర్షణలు, ఈవీఎంలలో అవకతవకల కారణంగా ఎన్నికను రద్దు చేసి, ఈ నెల 21న నిర్వహించారు. మొత్తం 285 పోలింగ్ స్టేషన్లలో ఈ ఎన్నిక జరిగింది. కేంద్ర బలగాల గట్టి భద్రత మధ్య ఈ రీపోలింగ్ జరిగింది. అయితే, పోటీకి ముందే తమ అభ్యర్థి తప్పుకోవడంపై టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు



నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు.

"లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్?లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం."

**పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది!**

నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్‌లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది.

"మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో జరుగుతున్న ఈ చలగాటాన్ని మేము ఎంత మాత్రం సహించం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి."

**విద్యార్థుల కలలపై దాడి!**

నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**రీ-నీట్**

మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని మొదట్లో వార్తలు వచ్చాయి. దీనితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆ ఆరోపణలను పరిశీలించి, పేపర్ లీక్ అయినట్లు ధ్రువీకరించి మే 12న పరీక్షను రద్దు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ కూడా గెస్ పేపర్లు బయటకు వెళ్లాయని అంగీకరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ ఎన్‌టీఏ జవాబుదారీతనాన్ని సమర్థిస్తూనే, జూన్ 21న రీ-టెస్ట్ పెడతామని ప్రకటించారు. ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి పేపర్ లీక్ లాంటివి జరగకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. కాగా, నీట్? పేపర్ లీక్ అయిన నేపథ్యంలో, ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఎయిమ్స్-దిల్లీకి అప్పగించాలనే డిమాండ్లు కూడా వెల్లువెత్తాయి.

# ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్
# రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన నేపథ్యంలో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే భారత్‌లో వారం రోజుల వ్యవధిలో పెట్రోల్, డీజిల్ ధరలు మూడు సార్లు పెరిగాయి. అలాగే గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంలోనూ పలు మార్పులు సంభవించాయి. అయితే ఈ సంక్షోభ సమయంలో భారత్‌కు ఒక గుడ్‌న్యూస్. రాజస్థాన్‌లోని జైసల్మేర్ బేసిన్‌లోని దండేవాలా క్షేత్రం (ఫీల్డ్)లో సహజ వాయువు నిల్వలు భారీగా బయటపడ్డాయి. ప్రభుత్వ రంగ ఇంధన సంస్థ అయిన ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాంతంలో గ్యాస్ నిల్వలు ఉన్న ఒక కొత్త పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. దీంతో దండేవాలా క్షేత్రం ద్వారా దేశం ఇంధన రంగంలో ఒక కీలకమైన పురోగతిని సాధించింది.

**ఆయిల్ ఇండియా లిమిటెడ్ ప్రకారం**

దండేవాలా క్షేత్రంలో తక్కువ లోతులో ఉండే సాను ఫార్మేషన్ అనే పొరలో తొలిసారిగా సహజవాయువు నిల్వలు ఉన్నట్లు ఆయిల్ ఇండియా లిమిటెడ్ సైంటిస్టులు గుర్తించారు. ప్రస్తుతం ఈ గ్యాస్ క్షేత్రం రోజుకు సగటున 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును ఉత్పత్తి చేస్తోంది. ఈ ప్రాథమిక ఉత్పత్తి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. విస్తృతమైన పరీక్షలు, అభివృద్ధి కార్యకలాపాల తర్వాత సహజ వాయువు ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగొచ్చు. ఈ విజయం దేశ ఇంధన స్వయం సమృద్ధి దిశగా పడిన ఒక పెద్ద ముందడుగుగా ఇంధన రంగ నిపుణులు అభివర్ణించారు.



చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్ చాలా కాలంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్త దేశీయ సహజ వాయువు నిల్వలను కనుగొనడం, ఉత్పత్తిని ప్రారంభించడం ఇంధన భద్రతకు ఒక సానుకూల సంకేతంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ చొరవ దేశీయంగా సహజ వాయువు లభ్యతను పెంచడానికి, దిగుమతులపై చేసే వ్యయాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణ రాజస్థాన్‌లో పెట్టుబడి, ఉపాధి అవకాశాలను పెంచుతుందని భావిస్తున్నారు.

**'దేశ ఇంధన రంగానికి దక్కిన విజయం'**

దండేవాలా క్షేత్రంలో నేచురల్ గ్యాస్ నిల్వలను ఆయిల్ ఇండియా లిమిటెడ్ కనుగొనడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది దేశ ఇంధన రంగానికి దక్కిన ఒక ముఖ్యమైన విజయంగా అభివర్ణించారు. ఈ క్రమంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందాన్ని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఇంధన భద్రత, స్వయం సమృద్ధి దిశగా నిరంతరం పురోగమిస్తోందని కొనియాడారు. దేశీయ ఇంధన స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ఇటువంటి ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. "దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయాలన్న భారత్ ప్రయత్నం రాజస్థాన్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ దండేవాలా క్షేత్రంలో కొత్త గ్యాస్ నిల్వలున్న పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, నాయకత్వంలో తక్కువ లోతులో ఉన్న సాను ఫార్మేషన్ నుంచి రోజుకు దాదాపు 25,000 స్టాండర్ట్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువు తొలిసారిగా విడుదల కావడం ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి మరింత ఊపునిస్తుంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందం పట్టుదల, సాంకేతిక నైపుణ్యం, అచంచలమైన నిబద్ధతకు అభినందనలు" అని హర్దీప్ సింగ్ పూరీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన అన్వేషణ పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడమే ఈ విజయానికి కారణమని ఆయిల్ ఇండియా లిమిటెడ్ స్పష్టం చేసింది. రాజస్థాన్‌లోని దండేవాలా క్షేత్రంలో సాధించిన ఈ చారిత్రక విజయానికి ప్రోత్సాహం, మద్దతు అందించిన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ధన్యవాదాలు తెలియజేసింది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా నిరంతర అన్వేషణ ప్రయత్నాలు, సాంకేతిక నైపుణ్యంతో దేశీయ హైడ్రోకార్బన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా దేశ ఇంధన భద్రతను పెంపొందించడానికి ఆయిల్ ఇండియా లిమిటెడ్ కట్టుబడి ఉందని పేర్కొంది.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు





**నంద్యాల:మే=24 ప్రజాజ్యోతి** నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంలి ప్రజల్లో భద్రతాభావం కల్పించేందుకు ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, ఐపియస్ గారి ఆదేశాలు నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా గుర్తించి అరికట్టేందుకు, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని మరింత బలపరిచేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, ఐపియస్ గారి ఆదేశాలమేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున ముమ్మరంగా 'కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా, ముఖ్యంగా మాదకద్రవ్యాల డ్రగ్స్ .గంజాయి నియంత్రణ కొరకు ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు ,నేర చరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేయడం జరిగింది.

ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్లు ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి ,అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పలు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

**తనిఖీలు జరిగిన ప్రాంతాల వివరాలు:**

1.వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు గ్రామం
2.నందికొట్కూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షికారిపేట
3.సుండిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి తండా నందు
4. జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుడిచెర్ల గ్రామం
5.ఎన్. రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతమ్మతండా గ్రామం నందు పోలీసులు ప్రత్యేక బలగాలతో ప్రతి ఇల్లూ, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ "జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ లేదు. ప్రజల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్, గంజాయి) రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం మరియు గ్రామాల్లో, పట్టణాల్లో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112, 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి." ఈ తనిఖీల్లో సంబంధిత ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, మరియు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండనిండుగా వేలాది భక్తజనం

**దారంతా వాహనాల మయం!**

**భక్తుల ఇక్కట్లు పట్టించుకోని దేవస్థానం అధికారగణం!**

**ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల వైఫల్యం!**



**నంద్యాల (బేతంచర్ల)ప్రజాజ్యోతి** అధిక జ్యేష్ఠ మాసం మొదటి శనివారం శ్రీ ఘన మద్దిలేటి స్వామి క్షేత్రం కొండంత భక్తజనంతో క్రిక్కిరిసిపోయింది. శ్రీ గణ మద్దిలేటి స్వామికి మొక్కుబడిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమందిగా భక్తులు శ్రీ స్వామి సన్నిధికి తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించి స్వామి కృపకు పాత్రులు అయ్యారు. జిల్లా నుంచే కాకుండా ఉమ్మడి కర్నూలు - నంద్యాల జిల్లాలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తమ సొంత బాడుగ , వాహనాలు, టూ వీలర్లపై వేలాది వాహనాల్లో తరలిరావడంతో కొండపై తగిన పార్కింగ్ సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వాహనాల రాకపోకల నియంత్రణ లేక పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోయి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మొక్కుబడులు సమర్పణ కోసం పెద్దయెత్తున వచ్చిన వేలాది మంది భక్తులు దేవస్థానం బాడుగ సత్రాలు లభించకపోవడంతో ఎవరికి వారు క్షేత్ర పరిధిలోని వ్యవసాయ పొలాల్లో షామియనాలు వేసుకుని వేసుకొని వంటలు వండుకుని స్వామికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అయితే ప్రతియేటా తెలుగు నూతన సంవత్సరాది ప్రారంభం నుంచి వరుసగా నాలుగు నెలలు ప్రతి శనివారం భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటారని తెలిసిన స్థానిక దేవస్థాన అధికారులు భక్తుల తాకిడికి తగ్గట్లు ముందస్తు ఏర్పాట్లగురించి పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపించారు. పెద్దఎత్తున వచ్చే వాహనాల రాకపోకల ట్రాఫిక్ నియంత్రణలోకూడా పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# యుటిఎఫ్ కార్యాలయం సమస్యల పరిష్కార కేంద్రంగా రాణించాలి

**- కార్యాలయ ప్రారంభోత్సవంలో**

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజ**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (ప్రజా జ్యోతి)** యుటిఎఫ్ కార్యాలయం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార కేంద్రంగా రాణించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ప్రొద్దుటూరు లోని గాంధీ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్రొద్దుటూరు ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్న యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రొద్దుటూరులో ప్రారంభించడం శు భ పరిణామన్నారు. ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యుటిఎఫ్ ప్రొద్దుటూరులో కార్యాలయాన్ని ప్రారంభించడం ఈ ప్రాంతం ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. సమస్యల పట్ల నిక్కచ్చిగా ప్రశ్నించడం, అవినీతిని ఎండగట్టడం యుటిఎఫ్ కే సొంతమని ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. పాలకుల విధానాలు ఒకవైపు, మారుతున్న కాలానుగుణ పరిస్థితులు మరొకవైపు ప్రభుత్వ విద్యారంగం నానాటికి బలహీనపడుతున్నదని, ప్రభుత్వ విద్యా రంగం బలహీన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకుంటేనే పేదలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రొద్దుటూరు యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ కేంద్రంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూనే, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సైతం వేదిక కావాలని ఆయన కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ఉపాధ్యా యుల, విద్యారంగ సమస్యల పట్ల నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వ హించే ఏకైక ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల బలమైన ఉద్య మాలు నిర్వహించే యుటిఎఫ్ కార్యాలయాన్ని ప్రొద్దు టూరులో సైతం ప్రారంభించుకోవడం సంతోషకర పరిణా మమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యన్నారు. ఉద్యోగుల విషయంలో పాలకులందరి వైఖరి ఒకేలా ఉందని విమర్శించారు. 12వ పిఆర్సీ అమలు, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెండింగ్ డిఏల విడుదల, సిపిఎస్ రద్దు లాంటి, కారుణ్య నియామకం లాంటి సమస్యలను ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి ప్రాతినిధ్యాలు చేయడంతో పాటు పోరాట కార్యక్రమాలు చేపట్టామని, ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమాలను మరింత ఉతృతం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని ప్రగల్బాలు పలుకుతున్న పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఒకవైపు ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల అడుగులకు మడుగులొత్తుతూ మరో ప్రక్క ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడం ఎలా సాధ్యమవుతుందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఉపాధ్యాయులతోపాటు, ప్రజలు, విద్యావేత్తలు, మేధావులు నడుం బిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎన్.కంబగిరి, పి.ఫయాజుద్దీన్, ఎం.శ్రీనివాసులు, కె.చెన్నయ్య కె.మురళీకృష్ణ, సి.వి.రమణ, జి.గోపీనాథ్, డి.సుబ్బారావు, ఎ.డి.దేవ దత్తం, కె.ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.లక్ష్మీ ప్రసన్న రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం , ప్రధానోపాధ్యాయులు గుడిమె బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడి కార్యక్రమానికి హాజరైన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె :మే=24 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం మీరాపురం గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి స్వగ్రామం నందు నిర్వహించిన శ్రీ పెద్దమ్మ, సుంకులమ్మ, దస్తగిరి స్వామి మొక్కుబడి కార్యక్రమానికి హాజరైన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి.

## అవుకు మండలం జూ నుంతల గ్రామానికి చెందిన


**నరసింహ (22)అనే యువకుడుపై ఫోక్సో నమోదు**



**బనగానపల్లె( అవుకు)ప్రజాజ్యోతి :మే=24** వివరాలకు వెళ్తే అదే గ్రామానికి చెందిన ఓ బాలికకు మాయ మాటలు చెప్పి. మూడు సంవత్సరాల నుండి ఇంట్లో ఎవరు లేని సమయంలో బాలికను శారీరకంగా అనుభవిస్తూ లైంగిక వంచన తీర్చుకొని ఎవరికైనా చెప్తే నిన్ను చంపేస్తానని బెదిరించి వేధించవాడని బాలిక తల్లిదండ్రులు తెలిపారు.

## బెంతుకుర్తి అబ్బాయి మృతి వైసీపీకి తీరని లోటు-ముదునూరి

**అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన మురళీకృష్ణం రాజు**



**కాకినాడ జిల్లా మే 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త,వైసీపీ సీనియర్ నాయకులు బెంతుకుర్తి అబ్బాయి అకాల మరణం చెందడం వైసీపీ పార్టీకి తీరని లోటని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పేర్కొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళీ కృష్ణంరాజు అబ్బాయి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని పాడె మోసి తన అనుబంధాన్ని,మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ ఘటన అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బాయి పార్టీకి ఎంతోకాలంగా అంకితభావంతో సేవలందించిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే ఆ కుటుంబానికి పార్టీ తరపున,వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,కోన బాబ్జి,తూపాటి బాబ్జి,నాగులపల్లి ఏసు,రాపా అప్పన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఉష్ణోగ్రతలు రోజురోజుకు అధికమవుతున్న నేపథ్యంలో పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో మాజీ ఎంపీటీసీ పూండ్రు లక్ష్మి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా త్రాగునీరు ,మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఆర్టీసీ కాంప్లెక్స్ కు వస్తుంటారని తెలిపారు. ప్రయాణికులు ,బాటసారులు,బయటకు వెళ్ళే ,మహిళలు ,చిన్నారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# హెచ్ రవి సేవా స్ఫూర్తికి నిదర్శనం.. కూనవరంలో హెచ్చు రాహుల్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం








**కూనవరం, మే 24 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం గ్రామ బస్టాండ్ ఆవరణంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హెచ్చు రాహుల్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీవో గారు, పోలీస్ శాఖకు చెందిన ఓఎస్డీ పంకజ్ కుమార్ మీనా ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికులు, ప్రజలకు చల్లటి మజ్జిగ, కూలింగ్ వాటర్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని అభినందించారు. హెచ్చు రాహుల్ జ్ఞాపకార్థంగా ఆయన బాబాయిలైన హెచ్ రాము, హెచ్ రవి దాతృత్వంతో ముందుకు వచ్చి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ముఖ్యంగా హెచ్ రవి సామాజిక సేవా దృక్పథంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు.

# బీజేపీ కూనవరం మండల యువ మోర్చా అధ్యక్షులుగా పూణెం. సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సోయం సుధారాణి

**కూనవరం మే 24 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లా అధ్యక్షులు ఉయిక. బుల్లి కొండలు దొర ఆదేశాల మేరకు ఈరోజు కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ సీనియర్ నాయకులు నోముల. రామారావు పాయం.వెంకయ్య గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో మండల యువమోర్చా అధ్యక్షులు గా పూణెం .సురేష్ ను నియమించడం . గత కొన్ని సంవత్సరములుగా సాధన కార్యతకర్త నుండి మండల కమిటీ సభ్యుడిగా కొనసాగినటువంటి సురేష్ కు మండల కమిటీ ఆధ్వర్యంలో యువ మోర్చా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా. ఎన్నుకోవడం జరిగినది. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా సోయం. సుధారాణి ని నియమించడం జరిగినది. భారతీయ జనతా పార్టీ మహిళలకు అనేక రంగాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ




భారతీయ జనతా పార్టీ మహిళలను గుర్తించి కూనవరం మండలం మహిళా మోర్చ అధ్యక్షురాలిగా సుధారాణి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మండల స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పూణెం సురేష్ సోయం సుధారాణి తెలిపారు



ఈ కార్యక్రమంలో బిజెపి మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ సీనియర్ నాయకులు నోముల రామారావు పాయం వెంకయ్య గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాపారపు పవన్ కుమార్ రిసెప్షన్ వేడుకలో!.. జనసైనికులు...





**వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతి ప్రతినిధి)**జనసేన పార్టీ యూత్ నాయకులు కాపారపు పవన్ కుమార్, దంపతుల రిసెప్షన్ అంగరంగవైభవంగా జరిగింది. ముఖ్యఅ ధితులతో ప్రాంగ ణంలకలాడింది. ఈకార్య క్రమానికి జనసేన పార్టీ వీరమహిళ బాగుల ప్రమీలరాణి, జన సేనపార్టీ అధ్యక్షకార్యదర్శి ములకాల సాయి కృష్ణ,బాగుల అంజన్ రావు,పవన్,శేషు,తదితరులు ఆశీస్సులు అందించారు. అనంతరం జనసైనికుడు ముంజపు వెంకన్న దంపతుల కుమార్తె చి"పావని ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవరగట్టులో శ్రీ మాలమల్లేశ్వర స్వామికి విశేష పూజలు



**హోళగుంద, మే 24, ప్రజా జ్యోతి న్యూస్ –** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామిల ఆధ్వర్యంలో శ్రీ మాలమల్లేశ్వర స్వామి వారికి, అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చనలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. అలాగే అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు నుదుటన కుంకుమ, బండారు(పసుపు)లతో తిలకధారణ చేసి స్వామివారి ఆశీస్సులు అజేశారు. అనంతరం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

# వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్న భర్త ప్రియుడితో కలిసి హతమార్చి పూడ్చిపెట్టిన భార్య

వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ మహిళ తన భర్తను హత్య చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గంగాపురం గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి కల్పన దంపతులు ఉండేవారు. భార్య ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తోంది. మానూర్‌కు చెందిన చింటుతో కల్పన వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం. వివాహేతర సంబంధానికి భర్త అడ్డొస్తున్నాడని భావించిన భార్య ప్రియుడితో కలిసి చింటును హత్య చేసింది.



మృతదేహాన్ని జేసీబీతో గొయ్యి తీసి పూడ్చిపెట్టింది. తొమ్మిది రోజులుగా భర్త కనబడట్లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే దర్యాప్తులో కల్పనను విచారించగా తమ బంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ముత్యంరెడ్డిని హత్య చేసినట్లు విచారణలో తేలింది.

# అల్లూరి సూరన్న జెడ్పీ హై స్కూల్‌లో భోజనశాలకు శంకుస్థాపన



**తాళ్లపూడి,మే 24,ప్రజాజ్యోతి న్యూస్**తాళ్ల పూడి మండలంలోని అన్నదే వరపేట గ్రామంలో గల అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ హై స్కూల్ నందు భో జనశాల నిర్మాణానికి ఆదివారం శంకు స్థాపన చేశారు. హై స్కూల్ స్థలదాత అల్లూరి వంశీకులు, టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య ఆధ్వర్యంలో గ్రామ స్తుల సహకారంతో సుమారు రూ.2 లక్షల వ్యయంతో భోజనశాల నిర్మిం చడం జరు గుతుందని ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా విక్రమా దిత్య మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన భోజనశాల ఏర్పాటుకు గ్రామపె ద్దలందరూ రాజకీయాలకు అతీతంగా కలిసి దాతల సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపడుతు న్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అద్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామా చంద్రమూర్తి, టి డి పి నాయకులు కొటారు వెంకట్రావు, జనసేన నాయకులు చెవ్వూరి బంగార్రాజు, బీజేపీ నాయకులు వెలుగుబంటి బాలకృష్ణ, స్కూల్ కమిటి చైర్మన్ ఉప్పె బంగారు బాబు, కవల రామాంజనేయులు, మానవత తాళ్లపూడి మండల అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, ఇంజరపు అబ్బులు, వెలుగుబంటి రఘు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నళిని మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పరిశీలకులు గా డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు మే 24 (ప్రజా జ్యోతి):** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పరిశీలకులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ని నియమించడం జరిగింది.

# కళ కల కోసం కాదు కళ ప్రజల కోసం..

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి

నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య...

**బనగానపల్లె (బేతంచర్ల) ప్రజాజ్యోతి :మే=24** ఈరోజు బెతంచెర్ల సిపిఐ కార్యాలయం లో




ఆంధ్రప్రదేశ్ ప్ర జానాట్యమండలి సభ్యత్వం కళాకారులకు ఇవ్వడం జరిగింది అనంతరం శివయ్య మాట్లాడుతూ కళ కల కోసం కాదు కళ ప్రజల కోసం అని ప్రజా చైతన్యం కోసమని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజల్లో ఉండి నేడు జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివిధ కళారుపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ అంతరించి పోతున్న బుర్రకతలు తోలుబొమ్మలాట చెక్కభజన రంగస్థలం నాటక కోలాటం పగటివేశాలు పొడపోతుల వారి కథలు గ్రామాల్లో తప్పేట్లు నవరంగి మేళం సన్నాయి మేళం బుడగ జంగాల కథలు వృత్తి కళలను కాపాడుకోవాలని ఏదైతే మనం ఈరోజు ఆనాటి ఆహారం మంచిది అని జొన్న సంగటి కొర్ర అన్నము సామ అన్నం అర్క అన్నం సద్ద రొట్టె చింత కాయ పచ్చడి రాగి ముద్ద ఆ ఆహారం కోరుకుంటున్నామో ఇప్పుడు మనకు కావాల్సింది ఆనాటి సంగీతం ఆనాటి పాటలు ఆనాటి సాహిత్యం ఆనాటి వీధి నాటకాలు వస్తే ఈ విష సంకృతి పోతుందని అన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం అంతరించిపోతున్న కళలను కాపాడుకోవడానికి గుర్తింపు కార్డులు ఉచిత బస్సు సౌకర్యం గుడులేని నిరుపేద కళాకారులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన వారికీ పెన్షన్ ఇవ్వాలని వారి కళలను ప్రదర్శించడానికి కళా వేదికలు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా నాయకులు చంటి కళాకారుడు డాన్స్ మాస్టర్ నాయక్ సురేంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు

## పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు

### భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.



**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి బనగానపల్లె( సంజామల) ప్రజాజ్యోతి :మే=24** భాగవత సప్తాహం కార్యక్రమం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా, బనగానపల్లె నియోజకవర్గం,సంజామల మండలం, పేరు సోమల గ్రామంలో శ్రీ విష్ణు కంటి క్షేత్రంలో శ్రీ బమ్మెర పోతన భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం గత వారం రోజులుగా శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా జరుగుతూ ఉంది. తల్లిదండ్రులైన రాముడు,రామలక్ష్మమ్మ ఆశీస్సులతో వారి కుమారుడు రామ్మోహన్ స్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. చివరి రోజైన ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మన పురాణ ఇతిహాసాలైన రామాయణం, మహాభారతం, మహాభాగవతం సమాజానికి నిత్య దిక్సూచికలన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా సమాజానికి తెలియజేశాడు. మహాభారతం ఒక ధర్మశాస్త్రం, ఒక నీతి శాస్త్రం. ధర్మార్థ కామ మోక్షాలను మానవునికి బోధించే మహాకావ్యం. మహా భాగవతం మోక్ష శాస్త్రం. శ్రీ మహావిష్ణువు దశావతారాల లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం. ప్రహ్లాదుడు, ధృవుడు, అంబరీషుడు, ముచికుందుడు,కుచేలుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు. భాగవత సప్తాహం కార్యక్రమాన్ని తొలుత గంగా నది తీరంలో,కలియుగ ఆరంభంలో శుక మహర్షి అధ్యక్షతన పరీక్షత్తు మహారాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పరీక్షిత్తు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి. అటువంటి పవిత్రమైన భాగవత సప్తాహం కార్యక్రమాన్ని సంజామల మండలం,పేరు సోమల గ్రామంలో విష్ణు కంటి క్షేత్రంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆధునిక మానవునికి అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడు. అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, ఆధ్యాత్మికవేత్తలతో పరిచయాలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. చెన్నకేశవ స్వామి ఆలయ అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు హరికథ కళాకారులు రమణయ్య తమ ఆధ్యాత్మిక ప్రసంగాలతో భక్తులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో భాగవతులు చిన్న సుబ్బయ్య, రాఘవరెడ్డి, రామకంచిరెడ్డి, నరేంద్ర నాయుడు, బాలకృష్ణారెడ్డి, సుగమంచి పల్లి శివ, గంగాధర స్వామి,కృష్ణయ్య,గూటం బాలు యాదవ్, బ్రహ్మానంద రెడ్డి, మణికంఠ, అమరనాథ్ రెడ్డి,ఉత్తన్న,చిన్నకోట్ల నాగరాజు,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం రాష్ట్రంలో జనసేనపార్టీ ట్రెండ్

**యువతే భవిష్యత్ నిర్ణేతలు..**

**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**






**వి.ఆర్.పురం మే(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రస్తుతం జనసేన ట్రెండ్ రాజకీయాలుల్లో విపరీతంగా నడుస్తుంది. జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆశయాలు,సిద్ధాంతాలు,దేశభక్తి,సామాజిక దృక్పథం,అన్నీ వర్గాలకు చేరువ చేస్తున్నాయి. పవన్ వంటి నాయకులకోసం, యావత్తు భారతదేశం సుదీర్ఘంగా ఎదురు చూస్తోంది. ఇన్నాళ్ళకు లక్ష్యాలను నెరవేర్చే నాయకుడు వచ్చాడని అన్నీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్, ఒక వ్యక్తి కాదు,ఓ శక్తి. నవ సమాజాన్ని నిర్మించడంలో దేశగమనాన్ని మార్చగలిగే సామర్థ్యాన్ని ఆయన కలిగి ఉన్నాడని,పార్టీలకు భిన్నంగా ఓ అద్భుతమైన దృక్పథంతో ఆయన ముందుకెళ్తున్నతీరు భవిష్యత్ లో అన్నీ రాజకీయ పార్టీలు ఆకళింపు చేసుకోవాల్సిన అవసరం దేశ వ్యాప్తంగా నెలకొందని జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టంచేశారు. ఆదివారం ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అంటే ప్రాణంమని ఆయన ఆశయాలు అద్భుతంగా ఉన్నాయని అందుకే పవన్ కళ్యాణ్, ని గుండెల్లో పెట్టుకొని జనసేన పార్టీ కోసం నిరంతరం కృషిచేస్తున్నానని,సూచించారు. ఏజెన్సీలోపార్టీ నిర్మాణంపట్ల అంకితభావంతో పనిచేస్తూ న్నానని వివరించారు. తానొక సాధారణ కార్యకర్తగా జనసేన పార్టీకి సేవకుడిగా భావించుకుటున్నానని తెలిపారు. అధిష్టానం ఏ పనిచేయమని ఆదేశిస్తే తూచా తప్పకుండా చేస్తానని అన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, చొరవతోనే శాంతి భద్రతలు పునరుద్ధరణ సాధించామని మహిళలు భద్రంగా రోడ్లపై తిరుగుతున్నారని,కూటమి పాలనలో అవినీతి ధూరమైందని,పాలకులకు బాధ్యతలు పెరిగాయని ఆయన పేర్కొన్నారు. మూడు పార్టీల నాయకులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహారించడానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కారణమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్,నుచూస్తూ పెరిగానని ఆయనను అనుసరిస్తూ పవన్ వెంటనడుస్తానని తన జీవితలక్ష్యంగా పునర్గాటించారు. ఏబాధ్యత అప్పజెప్పినా శక్తినిమించి పార్టీ ప్రతిష్ట పెరుగేందుకు కృషిచేస్తానని,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ని కలిచేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని అవకాశం దొరికితే పోలవరం నిర్వాసితుల ప్రతీ సమస్య ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం దిశగా ప్రయత్నం చేస్తానని,ప్రజాజ్యోతి ప్రతినిధికి వివరించారు.

# అనుకున్న సమయానికి అన్నవరం వంతెన నిర్మాణ పనులు పూర్తి...





**జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!...**

**వి.ఆర్.పురంమే24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** అనుకున్న సమయానికి అన్నవరం,వంతెననిర్మాణ పనులు వేగవంతంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో క్వాలిటీగా, చక, చకా, సాగుతున్నాయని, జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, తెలిపారు. ఆదివారం,ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ,భేష్ మట్టంనిర్మాణం,తూరలు అమర్చి కాంక్రీట్ పనులు జరుగుతున్న నేపథ్యంలో అనుకున్న సమయానికి వంతెననిర్మాణపనులు పూర్తిచేసి అందించేందుకు సిద్ధపడుతున్నారని తెలిపారు. వచ్చే జూన్,జులై, ఆగష్టు, మాసాల్లో రెండు మండలాలకు,40 గ్రామాలు,5 పంచాయతీల ప్రజలకు ఈవంతెన ఎంతో ఉపయోగకరంగా మారబోతోందని వివరించారు. అనుభవం, ఆలోచన, నిజాయితీ, ఉన్ననా యకులపాలనలో అద్భుతాలు జరుగుతాయని సూచించారు. రెండేళ్లు పూర్తి కావస్తుంది. రాబోవుమూడేళ్ళలో ప్రజలు ఆశించినఅభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అద్భుతంగా ఉండబోతుందని జోస్యం చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం,నిర్వాసితులకు న్యాయం చేయడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టంచేశారు. అన్నవరం వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న తీరును ఆయన ప్రశంసించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ నారాయణ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డిలకు నివాళులు అర్పిస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వ, మధు



**మే 24 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండ నియోజకవర్గం లోని రాకెట్ల గ్రామంలో ఉరవకొండ నియోజకవర్గం సమన్వయ కర్త వై విశ్వేశ్వర్ రెడ్డి గారి తండ్రి రాకెట్ల నారాయణరెడ్డి మరియు తమ్ముడు రాకెట్ల రవీంద్రనాత్ రెడ్డి గారి 31 వ వర్ధంతి సందర్బంగా వారి సమాధికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉరవకొండ నియోజకవర్గం సమన్వయ కర్త వై విశ్వేశ్వర్ రెడ్డి గారు మరియు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఉరవకొండ నియోజకవర్గం పరిశీలకులు వైసీ గోవర్ధన్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి గారు,అలాగే జోనల్ అధికార పదినిధి ఖం రమణ, వైఎస్సార్ విద్యార్థి విభాగం జోనల్ 5 ఇంచార్జి ప్రణయ్ రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ రాష్ట్ర పంచాయతి రాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషన్ రెడ్డి వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ వెంకటేష్ పట్టణ ఉపాధ్యక్షులు గోపి పట్టణ కార్యదర్శి రఘునందన్ విద్యార్థి సంఘం నాయకులు వసీమ్ బేగ్ మరియు ఊరవకొండ నియోజకవర్గం కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# బీసీవై పార్టీలోకి భారీ చేరికలు

**జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్**

**సమక్షంలో పార్టీలో చేరిన పద్మశాలి సంఘం నేత బేత యేసు**



కాకినాడ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పిఠాపురం. (ప్రజా జ్యోతి) పిఠాపురం నియోజకవర్గంలో భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) బలోపేతమే లక్ష్యంగా చేరికల పర్వం ఊపందుకుంది. కాకినాడ జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ప్రముఖ నాయకులు శ్రీ బేత యేసు ప్రకాష్ తన అనుచరులతో కలిసి బీసీవై పార్టీలో చేరారు. పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ శీరం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్.. బేత యేసు ప్రకాష్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. బీసీల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం నిరంతరం పోరాడుతున్న బీసీవై పార్టీ సిద్ధాంతాలను నమ్మి విద్యావంతులు, సామాజిక సేవా తత్పరులు పార్టీలోకి రావడం శుభపరిణామన్నారు. రాబోయే రోజుల్లో పిఠాపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యు.కొత్తపల్లి మండలం బీసీవై పార్టీ కన్వీనర్ జి.వి.ఎస్.ఎన్ రాజు, గొల్లప్రోలు మండల కన్వీనర్ మూర్కుత్తే శివ, పిఠాపురం నియోజకవర్గ యూత్ కన్వీనర్ పీతల రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పీతల చిన్న, ఉర్లంకల గంగాధర్, కుక్క పండు, గొర్ల కొండబాబు, మూర్ఖుర్తి గణేష్, పీతల నరేష్, మొరుగుతూ ముసలి, బండారు చిన్నారావు, ఉర్లంకల శ్రీను, బత్తులు రాజా తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కౌడా చైర్మన్‌గా తలాటం సత్య ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) (స్టాఫ్ రిపోర్టర్)** :కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కౌడా) చైర్మన్‌గా నియమితులైన శ్రీ తలాటం సత్య ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలో అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక ఫ్యాబిన్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌడా నూతన చైర్మన్ శ్రీ తలాటం సత్యకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నగర అభివృద్ధిలో 'కౌడా' పాత్ర కీలకం: ఎంపీ ఉదయ్ శ్రీనివాస్కార్యక్రమంలో ఎంపీ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాకినాడ నగర సమగ్ర అభివృద్ధికి కౌడా అత్యంత కీలకమైన సంస్థ అని పేర్కొన్నారు. శ్రీ తలాటం సత్య నాయకత్వంలో నగర ప్రణాళికలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, సుస్థిరమైన అభివృద్ధిని సాధించడం, ఆధునిక పట్టణ నిర్మాణమే లక్ష్యంగా కౌడా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. నగర ప్రగతికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలకు క్విజ్ దోహదం





**గుంతకల్లు మే 24 (ప్రజా జ్యోతి):** పోటీ ప్రపంచంలో రాణించేందుకు, విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచేం దుకు క్విజ్ పోటీలు దోహద పడతాయని గుంతకల్లు ప్రథమశ్రేణి గ్రంథాలయ శాఖ అధికారిని కె. సుజాత పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి పోటీతత్వాన్ని అలవరి చేందుకు, సృజనాత్మక విజ్ఞానాన్ని, వ్యక్తిత్వ వికాశాన్ని పెంపొందించేందుకు వివేకానంద పాఠశాల ఉపాధ్యాలు కళ్యాణ్ ఆదివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, జనరల్ నాలెడ్జ్ నేర్పించడం అయినది...వీటి వలన విద్యార్థులలో ఆలోచ నాశక్తి, పోటీతత్వం, సబ్జెక్ట్ అవేర్నెస్ తో పాటు క్రమశిక్షణ, పట్టుదల విజయానికి సోపాలుగా నిలుస్తాయని తెలిపారు. అలాగే, విద్యార్థు లకు నీతి కథలు, మెమొరీ పవర్,పుస్తక పఠనం,దినపత్రి కల పఠనం నేర్పించారు. డొనెకల్ ఉపాధ్యాయులు అరవింద్ గణిత ప్రాథమిక అంశాల ద్వారా విద్యార్థులలో సమస్యలను పరిష్కరించడం, ఆలోచనా శక్తిని పెంచడం, లాజిక్‌ను అభివృద్ధి చెయ్యడం గూర్చి నేర్పించడం జరిగింది. ప్రతి రోజు గ్రంథాల యమును సద్వినియోగం చేసుకొని పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందిచు పోవాలిని తెలిపారు. గ్రంథాలయఅధికారినీ కె. సుజాత మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థి, విద్యార్థులకు మానసిక వికాసం కొరకు యోగ చేయించడం, పిల్లలకు కథలు చెప్పడం, కథలు చదివించడం అందులోని నీతి తెలియజేయడం, చదివిన పుస్తకం పై పుస్తకం సమీక్ష, మరియు నైతిక విలువలు నేర్పించడం అయినది. చిత్ర లేఖనం పిల్లలందరిచే చేయిం చడం జరిగింది. తదుపరి విద్యార్థునిలు సంస్కృతం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది.

# యువత క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి

## టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## టిడిపి యువనాయకులు రాజేంద్ర గౌడ్,భువనేశ్వర్ గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్

## వైభవంగా ముగిసిన అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్







**హోళగుంద,మే 24, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వేసవి సెలవుల సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం వైభవంగా ముగిసింది.ఆదివారం ఎపిడిఎస్ హోళగుంద ఙ హులేబీడు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది.ముందుగా టిడిపి యువనాయకులు రాజేంద్ర గౌడ్,భువనేశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ టాస్ వేసి మ్యాచ్ ను ప్రారం భించారు.మొదట బ్యాటింగ్ చేసిన హులేబీడు టీమ్ 10 ఓవర్లలో 128 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన ఎపిడిఎస్ హోళగుంద టీమ్ 10 ఓవర్లలో 97 పరుగులు చేసింది.దీంతో హులేబీడు టీమ్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన హులేబీడు టీంకు మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్,యువ నాయకులు రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు రూ.50000 నగదు బహుమతితో పాటు కప్ ను అందించారు.రన్నర్ గా నిలిచిన ఎపిడిఎస్ హోళగుంద టీమ్ కు రూ.30000 నగదు బహుమతితోపాటు కప్పును అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు.క్రీడలు శారీరక,మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంతోపాటు, నైతిక సామాజిక వికాసాలను పెంపొందిస్తాయన్నారు.యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.యువతను ఇదే విధంగా ఎల్లప్పుడూ తమ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాగోడి రాము,మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్,మైనారిటీ అధ్యక్షుడు మోయిన్,బుడగ జంగాల రామంజీని,మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్, వీరేష్, తిమ్మా రెడ్డి,హుసేన్ పీరా,కన్నయ్య,గిరి,పవన్, జనసేన కన్వీనర్ అశోక్,బిజెపి నాయకులు ప్రసాద్, జాంటి వీరేష్,స్కూల్ చైర్మన్ ద్వారకనాథ్,ఆర్గనైజర్లు శాలి.అమాన్, మల్లయ్య, సిద్ధార్థ, మల్లి, బాగోడి శీను, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్యుల జీవనంపై భారం

**– యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ విమర్శ.**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం మాటిమాటికి పెంచుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల వల్ల సామాన్యుల జీవనం భారం అవుతున్నదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బద్వేలు ప్రాంతీయ మండలాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాదన విజయకుమార్ మాట్లాడుతూ పది రోజుల వ్యవధిలోనే మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ప్రజల నడ్డి విరచడమేనన్నారు. దేశంలో మాటిమాటికి పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ప్రజల జీవనాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఒకప్పుడు ఇంధన ధరల పెంపు ఎప్పుడో ఒకసారి జరిగేదని, కానీ నేడు అంతర్జాతీయ మార్కెట్ లో వస్తున్న మార్పులు, పన్నుల భారం, కార్పొరేట్ ప్రయోజనాలు, ప్రభుత్వాల ఆర్థిక విధానాల కారణంగా ఇంధన ధరలు మాటిమాటికి పెరుగుతున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కేవలం వాహనదారుల, రవాణా సమస్య మాత్రమే కాదని దేశ ఆర్థిక వ్యవస్థను మొత్తాన్ని ప్రభావితం చేసే అంశమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ భారం తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ఇంధనం అనేది ఆధునిక సమాజానికి ప్రాణధారమని, వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, రవాణా నుంచి విద్యుత్ ఉత్పత్తి వరకు ప్రతిరంగం ఇంధనం పైనే ఆధారపడి ఉంటుందని అలాంటి ఇంధన ధరలు పెరిగితే అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆయన తెలిపారు. దేశంలో ఒకవైపు నిరుద్యోగం మరోవైపు ధరల పెరుగుదల ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్తంగా మార్చివేస్తున్నదని ఆయన ఆరోపించారు. జీతం మీద ఆధారపడి జీవించే ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, డెలివరీ కార్మికులు డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంధనంపై భారీగా ఎక్సైజ్ సుంఖాలు విధించడం వల్లే ధరలు అధికంగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు ఒకవైపు పేర్కొంటున్నారని, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ దేశంలో వినియోగదారులకు ఆ ప్రయోజనం పూర్తిస్థాయిలో అందడం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయాలలో ధరలను నియంత్రించి, ఎన్నికల అనంతరం ధరలను విపరీతంగా పెంచడం ప్రజలను వందించడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడం, ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా ఇంధన రంగంలో సమస్యలను పెంచుతోందని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల ప్రజలు పడే ఇబ్బందులను అర్థం చేసుకొని పాలకులు తక్షణ చర్యలను చేపట్టాలని, ఇంధనంపై విధిస్తున్న అధిక పన్నులను తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని, ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు, ప్రత్యామ్నాయ ఇంధన వనరులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ ల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 24 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు యొక్క కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష. ప్రధాన కార్యదర్శులు నల్లిపోగు నాగేశం. కొమ్మద్ది ఈశ్వరయ్య, లు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 వేల మంది వీఆర్ఏలు కేవలం 10,500 రూ,, వేతనంతో 8 సం,, గా 8 రూ,, కూడా వేతనంలో పెంపుదల లేదు అయినా కూడా చేసేది ఏమీ లేక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేరుకు మాత్రం రెవిన్యూ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం అయినప్పటికీ వీరి కుటుంబాలు ఇంటిల్లపాది అర్ధాకలితో అలమటిస్తున్నారని తీవ్రమైన అప్పులు. ఆర్థిక ఇబ్బందులు. పెరిగిన నిత్యావసర ధరలతో తల్లడిల్లుతూ ఆవేదనకు గురై వీఆర్ఏలు నిర్దాక్షిణ్యంగా ప్రాణాలు వదులుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు దాదాపు 54 ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రభుత్వవిధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నారని వేతనం మాత్రం తాత్కాలిక వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని మొదలుకొని అధిక శాతం రాష్ట్ర మంత్రులకు , రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా వీఆర్ఏల సమస్యల పైన ప్రభుత్వ స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొరకు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయాన్ని పునః పరిశీలించాలి ( కెవిపియస్ )



**మే 24 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని కేవీపీస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సపోగు దేవసహాయం డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, చింతాడ ఆనంద్‌కు ఎస్సీ ధ్రువపత్రం కొనసాగించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో దళిత పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమైన చర్య. మతం మారినా కులం మారదనే సామాజిక వాస్తవాన్ని విస్మరించి, దళిత క్రైస్తవుల హక్కులను హరించేందుకు జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండించారు. శతాబ్దాలుగా అణచివేత, అంటరానితనం, సామాజిక వివక్షను అనుభవించిన దళితులు ఏ మతాన్ని స్వీకరించినా వారి సామాజిక పరిస్థితి మారదు. కులవివక్ష, అవమానాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలు, సామాజిక బహిష్కరణలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దళిత పాస్టర్లను లక్ష్యంగా చేసుకుని వారి ఎస్సీ ధ్రువపత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయం, అమానుషం.దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించాల్సింది పోయి, వారిపై కోర్టు వ్యాజ్యాల పేరుతో వేధింపులు చేయడం వెనుక హిందూత్వ మతోన్మాద శక్తుల కుట్ర దాగి ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సామాజిక విభేదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం దురదృష్టకరం. సమాజంలో విద్వేషాలు పెంచే ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలని సంఘం పిలుపునిస్తోంది.దళిత పాస్టర్లపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలి. ఎస్సీ ధ్రువపత్రాల రద్దు పేరుతో దళిత క్రైస్తవుల హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలి. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి పూర్తి రాజ్యాంగ హక్కులు కల్పించాలి. మతం పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను తిప్పికొట్టాలి. పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించి న్యాయం చేయాలి. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళిత పాస్టర్లకు న్యాయం చేయాలని, మతోన్మాద రాజకీయ కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలి అని వారు అన్నారు.

# రెండేళ్లకోకసారి జరిగే రాజులస్వామి జాతరకు భారీ ఏర్పాట్లు!..







**ఆదివాసీ నాయకపోడు వంశీయుల ఆరాధ్యదైవం రాజుల స్వామి!..**

**వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రెండేళ్ళకోకసారి జరిగే ఆదివాసీ నాయకపోడు రాజుల స్వామి,జాతర ఉత్సవాలు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.వివరాలు ఈవిధంగా! నాయకపోడు వంశీయుల ఆదివాసీ ఆరాధ్యదైవం శ్రీ కొర్రాజులు స్వామి,నిలువెత్తు నిదర్శనం. పోలవరం జిల్లా చింతూరు డివిజన్,వరరామచంద్రాపురం,మండలం,రేఖపల్లిలో కొలువైన కొర్రాజుల స్వామి,మహాజాతర రెండేళ్లకోక సారి వేలాదిమంది భక్తులకు దర్శనమిస్తున్నారు.ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో ఈ సంత్సరం జూన్ మొదటివారంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు భారీగానే జరుగుతున్నాయి.నాయకపోడు ఆదివాసీలు గ్రామపెద్దలు యువత జాతర ఏర్పాట్లు పనులు మొదలుపెట్టారు.రేఖపల్లి శివారు చెరువు ప్రాంతంలో ఆలయ ప్రాంగణంలో నిర్వాహణ ఏర్పాట్లు చేపట్టారు. మండల నలుమూలాల నుంచే కాకుండా తెలంగాణ, ఛత్తీస్గాడ్,ఒరిస్సా,పక్క మండలాలైన కూనవరం, చింతూరు, ఎటపాక, అశ్వారావుపేట, కుక్కునూరు, వెళ్ళేరుపాడు,తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.అందుకు తగ్గట్లే ఏర్పాటు కూడా నిర్వాహకులు చేస్తారు.తాతముత్తాత కాలం నుండి పూర్వీకులు ఈరేఖపల్లి, గ్రామంలో ఈజాతర జరుపుకొంటూ వస్తున్నారు. అట్టి సాంప్రదాయాన్ని నేడు ఉన్న వారి వంశీయులు అదే విధంగా నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకుంది.శ్రీ కొర్రాజులు స్వామిని,ఎంతో మహిమగల దైవంగా,ఆదివాసీ నాయకపోడు వంశీయులు విశేషంగా భావించి కొలుస్తారు. జాతర మే నెల 30 నుండి ప్రారంభమై జూన్ 9 వ తారీకుతో సుమారు 11 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహిస్తారు.ప్రతీ ఇంట్లో బంధువులు,స్నేహితులతో ఊరు ఊరంతా కళ,కళలాడుతుంది.గ్రామంలో పండుగ వాతావరణం ఒక్కసారిగా ఏర్పడుతుంది. పెద్ద సార్లమ్మ,చిన్న సార్లమ్మ, తల్లులు,కొడుకు చివరిరోజు అగ్నిగుండాల కార్యక్రమంతో రేఖపల్లి లో జాతర ఉత్సవాలు ముగుస్తాయి.ఆదిశగా భారీ ఎత్తున ఏర్పాట్లులో నిర్వాహకులు ఇప్పటి నుంచే కార్యక్రమాలు మొదలుపెట్టి ఏర్పాట్లు చేస్తున్నారు.శనివారం ఆలయంలో జాతర ఉత్సవాలను ప్రారంభానికి అంకురార్ప ణగా!కొబ్బరి కాయకొట్టి,ఆదివాసీ నాయకపోడు వంశీయులు జాతర పనులు ప్రారంభిస్తారు. ఆలయ(గుడి)ప్రధాన పూజారి సారా పాండురాజు,నాయకపోడు



గ్రామకుల పెద్దలు,చిక్కాల బాలకృష్ణ,(బాలు)వేటకాని రాముడు,వీర్ల నాగేశ్వరరావు,బేతి తిరుపతయ్య,కొట్టు ముత్యాల రావు,బేతి నాగేశ్వరరావు, బేతి సారయ్య, వీర్ల శ్రీనివాసరావు, వేటకాని మల్లయ్య,సూరిబాబు, సత్యనారాయణ,యువత ఆలయ కమిటీ సభ్యులుఅందరి సహకారంతో శ్రీకొర్రాజుల మహాజాతర ఏర్పాట్లుచేస్తూ సంబరాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

# జిల్లా క్రికెట్ అభివృద్ధికి కొత్త ఊపు

- నూతన క్రికెట్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ,పియుసి చైర్మన్, జిల్లా క్రికెట్ అధ్యక్షులు కూన రవికుమార్‌ల- క్రీడా రంగం అభివృద్ధితో యువతలో నూతన ఉత్సాహం- గ్రామీణ ప్రాంతాల యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉంది- సరైన శిక్షణ లభిస్తే జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరు : ఎమ్మెల్యే కూన రవికుమార్ - యువత క్రీడలపై వైపు మరింత ఆసక్తి కనబరచాలి- చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయి : ఎస్పీ మహేశ్వర రెడ్డి






**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీకాకుళం జిల్లా క్రికెట్ అభివృద్ధికి నూతన ఉత్సాహం లభించింది. జిల్లా స్థాయి పురుషుల మహిళలు క్రికెట్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమదాలవలస శాసన సభ్యులు , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,జిల్లా క్రికెట్ అధ్యక్షులు కూన రవికుమార్, జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ క్రీడా రంగం అభివృద్ధి చెందితే యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, సరైన అవకాశాలు , శిక్షణ లభిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు.జిల్లాలో క్రికెట్‌కు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని, యువ క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు.క్రీడాకారులకు నాణ్యమైన కోచింగ్, మెరుగైన ప్రాక్టీస్ సదుపాయాలు అందించడం ద్వారా జిల్లా నుంచి భవిష్యత్తులో మంచి క్రికెటర్లు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రికెట్ శిక్షణా సదుపాయాలను ఎమ్మెల్యే , ఎస్పీ పరిశీలించి ,యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు ఇలియాస్ , సెక్రటరీ వైస్ ప్రెసిడెంట్స్, సంఘం సభ్యులు, క్రీడా నిర్వాహకులు, కోచ్‌లు, యువ క్రికెటర్లు, అభిమానులు ,



పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు

**- లక్ష్మణన్న బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించిన బొత్స**



**రాజాం , ప్రజాజ్యోతి న్యూస్ :** శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను వైకాపా రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) , వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు (లక్ష్మణ రావు) మర్యాద పూర్వకంగా కలిశారు. రాజాం పర్యటనలో భాగం గా విచ్చేసిన ఆయనను రామారావు శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా లక్ష్మణన్న బాగున్నావా అంటూ బొత్స ఆప్యాయంగా పలకరిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో గల వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు , కార్య కర్తలు పాల్గొన్నారు..

## శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో నేడే మెగా జాబ్ మేళా

**ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్**



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 24** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నాడు జరిగే మెగా జాబ్ మేళా ను బ్రహ్మంగారిమఠం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ పత్రిక ప్రకటనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి కళాశాల కమిటీ సభ్యులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి ఆశీస్సులతో కడప లోని కొప్పర్తి నందు నిర్మించిన ఛానల్ పే కంపెనీ వారితో సంప్రదించి మా కళాశాలలో నేడు మెగా జాబ్ మేల నిర్వహించి బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించి వారి నిరుద్యోగతను తొలగించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా మా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకుగాను 10వ తరగతి ఆ పైన విద్యా అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చునని ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఉద్యోగం పొందిన వారికి ఆకర్షణీయమైన జీతముతో ఉచిత భోజనం వసతి రవాణా సౌకర్యంతో పాటు వైద్య సౌకర్యం కంపెనీవారు కల్పిస్తారని కావున బ్రహ్మంగారిమఠం మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం పొందగలరని ఆయన తెలిపారు.

## హెల్మెంట్ ధరించకుంటే ధరించకుంటే కేసులు జరినామాలు. ముమ్మిడివరం సి ఐ మోహన్ కుమార్



**ఐ పోలవరం ప్రజాజ్యోతి** డా. బి. ఆర్. అంభేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం ద్విచక్ర వాహనదారులూ.. మీ అవసరం మీకుంటాబానికి ఎంతైనా ఉంది హెల్మ్ ట్ దరించండి మీ కుటుంబం ఆశలను నెరవెర్చడానికి మీ వంతు ప్రయత్నం చేయడంటూ ముమ్మిడివరం పోలీసులు ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.. ఐ. పోలవరం మండలం ఎదుర్లంక వద్ద జాతీయ రహదారి పై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్న పలువురు ప్రయాణికులుకు, వారి కుటుంబ సభ్యులకు ఆదివారం సి. ఐ. మోహన్ కుమార్, ఎస్సై రవీంద్రబాబు లు హెల్మెట్ లేకపోవడంతో ఇటీవల జరిగిన ప్రమాదాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని వివరించారు.. దీనితో అనేక కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని వివరించారు.. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న యివకులకు వారి కుటుంబీకులచే హెల్మెట్ లు కొనిపించి దరింపచేశారు. హెల్మెట్ దరించకపోతే కేసులు, జరిమానాలు విదించడం జరుగుతుందని హెచ్చరించారు...

## రామాపురం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన టిడిపి యువనాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య జిల్లా రామాపురం మండలం, నల్లగుట్టపల్లి పంచాయితి, రామాపురంలో గల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహం వెళ్లి పరామర్శించిన టిడిపి యువనాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లు, ఇన్‌ఛార్జ్‌లతో ప్రత్యేక సమావేశం





ఉరవకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజంట్ల తో సమావేశం

**మే 24 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:–** ఉరవకొండ పట్టణంలోని వీర శైవ కళ్యాణమండపం నందు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి గారు మరియు యువనేత ప్రణయ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్షత్రస్థాయి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో రాబోయే SIR (Special Intensive Revision) ప్రక్రియపై అవగాహన సమావేశం. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు మారిన వివరాల అప్‌డేట్ వంటి అంశాలతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా మనం అందరం సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దాం. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ద్వారా SIR ఇంఛార్జ్ గోపీనాథ్ గారు యువనేత ప్రణయ్ రెడ్డి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి గారు, అధికార ప్రతినిధి వీరన్న గారు, మీడియా కోఆర్డినేటర్ కెవి రమణగారు, జెడ్పిటిసి సభ్యులు మామాతా త్రిలోక్ రెడ్డి గారు, ఎంపీపీలు నరసింహులు గారు, కరణం పుష్పవతి గారు, రమాదేవి గారు, నాయకులు బసవరాజు గారు, ప్రసాద్ గారు అశోక్ గారు, ఏసి ఎర్రిస్వామి గారు, ఐదు మండలాల కన్వీనర్లు, ఐటీ వింగ్ సభ్యులు, పార్టీ కేంద్ర కార్యాలయం ముఖ్య నాయకులు మరియు ఉరవకొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ లెవెల్ ఇన్చార్జులు ,బూత్ లెవెల్ ఏజెంట్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పదవులపై ఆశ లేదు.. పవన్ కళ్యాణ్ ఆశయాలే శ్వాస

**గొల్లప్రోలులో దూసుకుపోతున్న జనసేన సైన్యం**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, (ప్రజా జ్యోతి) ప్రతినిధి:బోర శివారెడ్డి**

పదవులపై ఆశ లేకుండా, కేవలం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనే లక్ష్యంగా గొల్లప్రోలు పట్టణంలో జనసేన సీనియర్ నాయకులు, వీరమహిళలు అహర్నిశలు శ్రమిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ పురోగతికి, ప్రజా సేవకు అంకితమై జనసేన జెండాను గొల్లప్రోలు గడ్డపై రెపరెపలాడిస్తున్నారు.

**ప్రజా సేవలో ముందుంజ**

గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్, సీనియర్ నాయకులు మామిడాల సూరిబాబు నాయకత్వంలో మిత్రమండలి సభ్యులు బస్సా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, మొగలి రామ్మూర్తి, పేకేటి సుబ్రహ్మణ్యం, తలారి శ్రీనివాస్, అనిశెట్టి సూరిబాబు, జనసేన నాయకులు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. పార్టీ తరపున పేద ప్రజలకు వైద్యం, విద్య రంగాలలో మెరుగైన సేవలు అందిస్తూ పవన్ కళ్యాణ్ పట్ల తమకున్న విధేయతను చాటుకుంటున్నారు. అందరితోనూ కలిసిమెలిసిపోయే తత్వంతో పట్టణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

**పార్టీకి అండగా వీర మహిళలు**

ఈ సేవా కార్యక్రమాల్లో వీర మహిళ వినుకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణితో పాటు పలువురు మహిళా నాయకులు చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ బలోపేతానికి మగవారితో సమానంగా వీరు కూడా క్షేత్రస్థాయిలో కష్టపడుతున్నారు.

**స్థానిక ఎన్నికలే లక్ష్యం**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొల్లప్రోలు పట్టణంలో జనసేన పార్టీ సత్తా చాటడమే లక్ష్యంగా ఈ జనసేన యోధులు ముందుకు సాగుతున్నారు. నిబద్ధత గల నాయకత్వంతో క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేయడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.


# తప్పుడు ప్రచారాలు చేసే జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పిన తీరు మారడం లేదు

## – అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!

**జి.కొండూరు:( మే 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి. కొండూరు గ్రామానికి చెందిన అంకెం సురేష్ సతీమణి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ఆదివారం పత్రికా ముఖంగా మాట్లాడుతూ...మూడు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి అమరావతి మీద తన అక్కసు మరోమారు వెలగక్కారని,అమరావతిలో చంద్రబాబు నాయుడు స్కాములు చేశారని, 2 లక్షల కోట్లు దోపిడీ చేశారని, పాడిందే పాట లాగా పాడుతున్నారన్నారు. నెల రోజులు బెంగుళూరు ప్యాలెస్ లో ఉండి తాఫీగా వచ్చి ప్రెస్ మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడి వెళ్ళడం జగన్ రెడ్డి కి పరిపాటే అని జగన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారికి కిలోమీటర్ కి 27 కోట్లు ఖర్చు అయితే అమరావతిలో 54 కోట్లు అవుతుంది అని మాట్లాడుతున్నారు, జాతీయ రహదారికి, కొత్త నగరంలో రహదారి నిర్మాణానికి తేడా తెలియని మీరు రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి అవ్వడం దురదృష్టం అన్నారు. అమరావతిలో రోడ్డుకు ఇరువైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్యాస్, కేబుల్, స్ట్రామ్ వాటర్ ఇలా అనేక రకాల మౌలిక సదుపాయాలతో కలిపి నిర్మాణం చేస్తున్నారన్నారు. రాజధానిలో నివసించే ప్రజలకు తర్వాత ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడే మౌలిక వసతులు సమకూర్చి రోడ్డు నిర్మాణం చేస్తున్నారు, జాతీయ రహదారికి ఇవేమీ ఉండవన్నారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ను సైబరాబాద్ గా మార్చి ఐటి కారిడార్లు ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేలాగా చేశారన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు విజన్ మీద నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కొరకు ఇచ్చారని, అమరావతి సెల్ఫ్ ఫైనాన్షియల్ ప్రాజెక్టు, అలాంటి దాని మీద 2 లక్షల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ఎందుకు ప్రజలను నమ్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చదువుకున్న పిల్లలు ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు చేయడం మీకు ఇష్టం లేదా, మీ పిల్లలే చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండాలా, అమరావతి మీద మీకు ఎందుకింత చిన్నచూపు ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా, మూడు ముక్కలాట ఆడారు, ఇప్పుడు అమరావతి మీద విష ప్రచారం, రాష్ట్రాన్ని నాశనం చేయాలనే లక్ష్యంతో ఉన్నారా.... 2019 ఎన్నికల ముందు 6 లక్షల కోట్ల అవినీతి అని ఆరోపణలు చేశారు, ఇప్పుడు అమరావతి మీద విష ప్రచారం , మావిగన్ అంటూ డ్రామాలు మావిగన్ పేరు చెబితే చంద్రబాబు నాయుడు గుండె ఆగుతుంది అని ఇష్టానుసారం మాట్లాడుతున్నారని,మీ తండ్రి వయస్సు ఉన్న వ్యక్తి గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి పరితపించే వ్యక్తి గురించి ఇలా మాట్లాడవచ్చా నేను మంచి వాడిని అంటూ రాముడు మంచి బాలుడు లాగా మాట్లాడుతున్నారు, మా తాత రాజారెడ్డి నీ చంపేసినవారు తిరుగుతున్నారని, పులివెందుల రక్త చరిత్ర మెదలు పెట్టింది మీ తాత రాజారెడ్డి కాదా.... పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలు పెంచి పోషించింది మీ కుటుంబమని మీ తాత రాజారెడ్డి అని పార్ధసారధి రెడ్డి చెబుతున్నారన్నారు. మా నాన్న ని సతీష్ రెడ్డి చంపించాడని తమరే మాట్లాడారు అదే వ్యక్తికి తమరు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, గతంలో ఏమి మాట్లాడారు మీరే చూడండి మీ నాన్న వైయస్ రాజశేఖరరెడ్డి ని చంద్రబాబు నాయుడు చంపారని నేడు మాట్లాడుతున్నారని,గతంలో సోనియాగాంధీ, కాంగ్రెస్ హస్తం ఉందని మాట్లాడారు, తర్వాత అంబానీ నేతృత్వంలో జరిగిందని మాట్లాడారని, అంబానీ చెప్పిన వ్యక్తికి రాజ్యసభ ఇచ్చారన్నారు. మీ తండ్రి ని చంపిన వారి మీద మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు, ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. మీరు మాట్లాడేది నాలుకతో నా లేక వేరే ఎద్దైనా, మీరే మాట్లాడారు కదా, నాడు కాంగ్రెస్ అని మాట్లాడి నేడు ఏంటి ఈ డ్రామాలు మా బాబాయి నీ చంపేసిన వారు దర్జాగా తిరుగుతున్నారు అని, నిజమే కానీ చంపిన వారు మీ ప్రక్కనే ఉన్నారు కదా జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విపరీతంగా ఉన్నాయని మాట్లాడుతున్నారు మీకు బుద్ధి ఉందా, మీ హయాంలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సేవించారన్నారు. గతంలో గంజాయి కి మూలాలు ఆంధ్రప్రదేశ్ గా చూపించాయి కానీ నేడు హోం మంత్రి సారధ్యంలో స్పెషల్ టాస్కోర్స్ వేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారన్నారు. పెట్రోల్ తమరి హయాంలో రాష్ట్ర ప్రభుత్వ ట్యాక్స్ విపరీతంగా పెంచిన తమరు పెట్రోల్ ధరలు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతిసే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం, మీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచిస్తున్నరన్నారు.




# సబ్సిడీ వేరుశనగ కోసం రైతన్నలు ఎదురుచూపు



**కంబదూరు, మే 24:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** వేరుశనగ విత్తనాల కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు సబ్సిడీపై పంపిణీ చేసే వేరుశనగ విత్తనాలు ఈ ఏడాది ఇప్పటికీ సచివాలయాలకు చేరకపోవడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పొలాలను సిద్ధం చేసుకుని విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే వేరుశనగ విత్తనాలు అందుబాటులోకి రాకపోవడంతో ఏం చేయాలో అర్థంకాక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సకాలంలో విత్తనాలు అందకపోతే సాగు ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా ఉండటంతో వెంటనే విత్తనాలు అందితేనే సాగు పనులు ప్రారంభించగలమని రైతులు చెబుతున్నారు. ఆలస్యమైతే దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి మండలంలోని రైతులకు సకాలంలో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తాగునీటి కోసం పొలాల బాట పట్టిన ఎర్రబల్లి గ్రామస్తులు

**ఎనిమిది రోజులుగా బోరు చెడిపోవడంతో మహిళలు, వృద్ధుల తీవ్ర అవస్థలు.**

**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన**



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 24 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా అట్లూరు మండలం పరిధిలోని తంబళ్లగొంది పంచాయతీకి చెందిన ఎర్రబల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. గ్రామంలో ఉన్న ఏకైక మంచినీటి బోరు గత ఎనిమిది రోజులుగా చెడిపోవడంతో కాలనీవాసులు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఉదయం నుంచే నీటి కోసం సమీప పొలాలు, బావుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామస్తుల జీవనం పూర్తిగా దెబ్బతింది. గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో చాలామంది కుటుంబాలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకుంటున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కష్టాలు మరింత పెరిగాయని గ్రామస్తులు వాపోతున్నారు. మహిళలు ఇంటి పనులను వదిలి గంటల తరబడి నీటి కోసం పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈరోజు చూస్తాం, రేపు మరమ్మతు చేస్తాం అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అత్యవసరమైన తాగునీటి సమస్యపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని మండిపడ్డారు. గ్రామంలో తాగునీటి కోసం ఇంతటి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెడిపోయిన బోరును మరమ్మతు చేసి గ్రామానికి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మామిడి తోట దగ్ధం



**బ్రహ్మంగారిమఠం–ప్రజా జ్యోతి మే 24** కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం జోకు పల్లె గ్రామం దళితవాడ కు చెందిన జాల జార్జి గత 12 సంవత్సరాల నుండి మామిడి తోట మీద తన జీవనాన్ని సాగిస్తున్నాడు ఆదివారం సుమారు 3 గంటలసమయంలో కరెంట్ షాట్ వల్ల ,5 ఎకరముల మామిడి తోట దగ్ధమైంది నేను అనేక సార్ల విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని అధికారుల నిర్లక్ష్యంతోనే నా ఐదుఎకరాలమామిడి తోట అగ్నికి ఆహుతి అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు అధికారులు తన రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# పిఠాపురం నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యం

ముఖ్యమంత్రి ఆశలపై నీళ్లు

**కాకినాడ జిల్లా కొండెవరం (యూ. కొత్తపల్లి)**

**బ్యూరో రిపోర్ట్, పిఠాపురం నియోజకవర్గం**




పిఠాపురం నియోజకవర్గంలో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. యూ. కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామంలో అభివృద్ధి పనుల పేరిట నిధుల దుర్వినియోగం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రూ. 9 కోట్ల నిధులు.. ఎక్కడ పోయాయి?**

కొండెవరం గ్రామ అభివృద్ధి కోసం సుమారు 9 కోట్ల రూపాయల భారీ నిధులు మంజూరైనట్లు విశ్వసనీయ సమాచారం. అయితే, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పనులు ఇంకా పూర్తి కాలేదు. నిధులు మంజూరైనా పనులు అసంపూర్తిగా వదిలేయడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**దోచుకోవడం.. దాచుకోవడం" ఇదేనా అధికారుల పని**

గ్రామంలో పనులు పూర్తి కాకముందే నిధులు ఎక్కడికి వెళ్లాయనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. "దోచుకోవడం.. దాచుకోవడం" అనే చందంగా కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు చేతులు కలిపి ఈ నిధులను పక్కదారి పట్టించారనే విమర్శలు స్థానికుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.

**పవన్ కళ్యాణ్ ఆశయం.. అధికారుల నిర్లక్ష్యం**

తన సొంత నియోజకవర్గమైన పిఠాపురాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని, ఆదర్శంగా తీర్చిదిద్దాలని పవన్ కళ్యాణ్ నియోజవర్గం పిఠాపురం ఎంతో ఆశతో ఉన్నారు. ఆయన నిరంతరం నియోజకవర్గ ప్రగతి కోసం శ్రమిస్తుంటే, కొందరు అధికారుల బాధ్యతారాహిత్యం మరియు నిర్లక్ష్యం కారణంగా ఆయనకు మరియు ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్** ఉన్నతాధికారులు స్పందించి కొండెవరం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న విచారణ జరపాలని, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గొల్లప్రోలులో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

రోగాల బారిన పడుతున్నామని స్థానికుల ఆందోళన



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా (నిల్) అయిపోయిందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రముఖ ఆలయమైన నూకాలమ్మ గుడి ఎదురుగా చెత్తాచెదారం భారీగా పేరుకుపోయింది. రోజుల తరబడి ఈ చెత్తను తొలగించకపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.

**దోమల ఉధృతి -- అనారోగ్య భయం**

గుడి ఎదురుగా పేరుకుపోయిన ఈ చెత్త కుప్పల వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల తాము ఎక్కడ భయంకరమైన రోగాల బారిన పడతామోనని భయాందోళన చెందుతున్నారు. ఈ పారిశుద్ధ్య సమస్యపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా, వారు కనీసం పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై స్థానికులు మండిపడుతున్నారు.

**రోడ్ల ఆక్రమణలు**

మరోవైపు, పట్టణంలో పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని చెప్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నూకాలమ్మ గుడి ఎదురుగా ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని, అలాగే రోడ్ల ఆక్రమణలను అడ్డుకుని పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని గొల్లప్రోలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అపిలేపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

గురువులను ఘనంగా సన్మానించిన 2004-2005 విద్యార్థులు.




**కళ్యాణదుర్గం : ప్రజా జ్యోతి న్యూస్,మే 24వ తేదీన.** కుందుర్పి మండల పరిధిలోని ఆపిలేపల్లి ఎంపీయుపిఎస్ పాఠశాల ప్రాంగణం నందు ఆదివారం నాడు సరికొత్త శోభను సంతరించుకుంది.విషయం2004-2005 విద్యా సంవత్సరంలో ఇక్కడ 7వ తరగతి చదివిన 65 మంది పూర్వ విద్యార్థులు సుదీర్ఘ కాలం తర్వాత ఒకే వేదికపైకి చేరి " ఆత్మీయ సమ్మేళనం " ఏర్పాటు చేసుకున్నారు.నాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ,వారి తీపి జ్ఞాపకాలను తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు.గురువుల సేవలు సంతోష భావాలతో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి.తిమ్మప్ప అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ,నాటి రోజుల్లో ఉపాధ్యాయులు వరదరాజులు,సర్దార్ బాబు గారలు గ్రామంలోనే స్థానికంగా నివసిస్తూ,పాఠశాల వేళల తర్వాత కూడా ప్రత్యేక శ్రద్ధతో తమకు చదువు చెప్పేవారని కొనియాడారు.నాడు వారు వేసిన బలమైన పునాదుల వల్లే నేడు తాము కర్ణాటక,బెంగళూరు వంటి వివిధ ప్రాంతాలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని,ఇది తమకు ఎంతో గర్వకారణంగా ఉందని విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు.నాటి గురువులను శాలువాలు కప్పి,జ్ఞాపికలతో విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.బొమ్మయ్య మాట్లాడుతూ,సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని వివరించారు.మారుమూల ప్రాంతమైన కుందుర్పి మండలంలోని ఆపిలేపల్లి గ్రామంలో స్థానికంగా ఉంటూ,విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడానికి అంకితభావంతో కృషి చేసిన వరదరాజులు,సర్దార్ బాబు సార్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సభకు హాజరైన ప్రముఖులు ఎంతో ఉత్సాహంగా,ఆత్మీయంగా సాగిన ఈ సమ్మేళనంలో నాటి విద్యార్థులతో పాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అతావుల్లా,డీలర్ విరుపాక్షి,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మారుతీ,మరియు అనురాధ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.పాత స్నేహితులను కలుసుకోవడం,గురువుల ఆశీస్సులు తీసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణంలో నెలకొంది.

## పిల్లలకు విద్య, క్రీడలు అవసరం

## నీతా అంబానీ



రిలయన్స్ ఫౌండేషన్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్‌పర్సన్ వ్యవస్థాపకురాలు 'నీతా అంబానీ' విద్య, క్రీడలు ప్రతి చిన్నారి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలని ముంబై ఇండియన్ జట్టుకు వివరించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'అందరికీ విద్య, క్రీడలు' అనే కార్యక్రమంలో నీతా అంబానీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పేద, వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లో అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా.. వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌ను వీక్షించేందుకు దాదాపు 20 వేల మంది నిరుపేద పిల్లలను ఆహ్వానించారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్ చిన్నారులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందించింది. క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు భావన పెంచుతాయని నీతా అంబానీ పేర్కొన్నారు.

# ఎస్సీ కాలనీలో గుక్కెడు తాగునీరు లేక ప్రజలు విలవిల



**గోపవరం మే 24.( ప్రజా జ్యోతి న్యూస్)**అధికారుల నిర్లక్ష్యానికి, పాలకుల ఉదాసీనతకు అట్లూరు మండలం యర్రబల్లి గ్రామం ఎస్సీ కాలనీలో సజీవ సాక్ష్యంగా మారింది. గత వారం రోజులుగా గ్రామంలోని తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వారం రోజుల క్రితం ఇక్కడి తాగునీటి బోరు మోటార్ కాలిపోవడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గుక్కెడు నీటి కోసం కాలనీ వాసులు కిలోమీటర్ల మేర పొలాల బాట పట్టాల్సి వస్తోంది. ఎండల తీవ్రతకు తోడు తాగునీరు కూడా లభించకపోవడంతో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపని నాయకులు, అధికారులు, బోరు మోటార్ కాలిపోయిన విషయాన్ని స్థానిక , సంబంధిత అధికారులకు, స్థానిక నాయకులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను విన్నవించినా "ఈరోజు చేస్తాం.. రేపు చేస్తాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు. అటు నాయకులు, కు ఇటు అధికారులుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం తాగడానికి నీరందించడంలో కూడా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన నాయకులు అధికారులు చొరవ తీసుకొని ఎర్రబల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలువురు కాలనీవాసులు వాపోతున్నారు .

## డిపాజిట్లపై బీవోఐ వడ్డీ పెంపు




**ముంబై :** బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీవోఐ) డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. రూ.3 కోట్ల లోపు ఏడాది నుంచి మూడేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటును పెంచిం ది. దీంతో ఏడాది నుంచి రెండేండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేటు 6.50 శాతానికి పెంచిన బ్యాంక్.. రెండేండ్ల నుంచి మూడేండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీని 6.60 శాతంగాను, అలాగే మూడేండ్లలోపు డిపాజిట్లపై వడ్డీని 6.70 శాతానికి సవరించింది. సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 -0.65 శాతం వడ్డీని చెల్లించనున్నది.

# భారత్ మ్యాచ్‌కు ప్రాధాన్యం ఇవ్వం.. ఎందుకంటే..!



ఐసీసీ టోర్నమెంట్ ఏదైనా భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. పురుషుల జట్టైనా, మహిళల టీమైనా నువ్వానేనా అంటూ తలపడడం అభిమానులకు భలే కిక్కిస్తుంది. ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్‌లో మరోసారి దాయాదులు తాడోపేడో తేల్చుకోనున్నాయి. లీగ్ దశలో చిరకాల మ్యాచ్ గురించి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అందరూ ఊహిస్తున్నట్టు ఇండియాతో మ్యాచ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వబోవని ఫాతిమా పేర్కొంది. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా పాకిస్థాన్ జట్టు లాహోర్‌లో శిక్షణ శిబిరంలో బిజీగా ఉంది. జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో జరుగనున్న మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవుతున్నారు? అని కెప్టెన్ సనా ఫాతిమాను మీడియా ప్రశ్నించగా ఆమె 'అదేం లేదు.. ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం లేదు' అని చెప్పింది. మేము ప్రపంచకప్ కోసం బాగా సన్నద్ధమయ్యాం. వరల్డ్‌కప్‌లో ప్రతి మ్యాచ్ ముఖ్యమే. టీ20 ఫార్మాట్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. అందుకని మేము ఒక మ్యాచ్ కోసం ప్రత్యేకంగా సిద్ధమవ్వడం లేదు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. దేవుడి ఆశీర్వాదంతో మేము మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటున్నాం అని ఫాతిమా వెల్లడించింది.

**భారత్ 13సార్లు**

ఇటీవలే స్వదేశంలో జింబాబ్వేను వైట్‌వాష్ చేసిన పాకిస్థాన్ ప్రపంచకప్ పోటీలకు ఆత్మవిశ్వాసంతో రానుంది. కెప్టెన్ ఫాతిమా 15 బంతుల్లోనే వేగవంతమైన అర్ధ శతకతో రికార్డు నెలకొల్పింది కూడా. వరల్డ్‌కప్ ముందు ఐర్లాండ్, వెస్టిండీస్‌తో పాక్ ముక్కోణపు సిరీస్ ఆడనుంది. జూన్ 12 నుంచి మొదలయ్యే పొట్టి కప్‌లో భారత్, పాక్ గ్రూప్ ఏలో ఉన్నాయి. లీగ్ దశలో ఇరజట్లు జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తలపడనున్నాయి. రికార్డు గమనిస్తే.. టీ20 వరల్డ్‌కప్‌లో పాక్‌పై టీమిండియాదే పైచేయి. ఇప్పటివరకూ 16 మ్యాచుల్లో భారత్ 13సార్లు దాయాదిని చిత్తు చేసింది.

# ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**పోరాటాలతోనే ఆర్టీసీ ప్రైవేటీకరణ అడ్డుకుంటాం**

**కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి మే 24 ప్రజా జ్యోతి** ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, పోరాటాలు ద్వారానే ఆర్టీసీ ప్రైవేటీకరణ అడ్డుకుంటామని , కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ హితవు పలికారు.ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న హమాలీ, స్వీపర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీ సేవలను క్రమంగా ప్రైవేటీకరించే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని సాంబశివ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలకు భద్రతతో కూడిన రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసీని బలహీనపరిచి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం కార్మిక, ప్రజా వ్యతిరేక చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు.ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ, డ్రైవింగ్, మెయింటెనెన్స్ తదితర వ్యవస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు ఆర్టీసీ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. ఎలక్ట్రికల్ బస్సులను పూర్తిగా ఆర్టీసీ యాజమాన్యం మరియు ఆర్టీసీ ఉద్యోగుల ద్వారానే నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన బస్సులను ప్రైవేటు చేతుల్లో పెట్టడం ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడమేనని విమర్శించారు.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఖాళీ పోస్టుల భర్తీ, పని ఒత్తిడి, ఉద్యోగ భద్రత, వేతనాలు, పదోన్నతులు, సంక్షేమ అంశాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం అన్యాయమన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమని ఆరోపించారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తూ, ప్రజా ఆస్తులను ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకలని, వాటిని బలహీనపరిస్తే సాధారణ ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను ఆప్కాస్ లో చేర్చాలని, ఆర్టీసీ సంస్థ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు, బస్టాండ్ లో లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్న హమాలీలకు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,స్వీపర్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గజపతి,రమణ నాయుడు,గంగులప్ప, దామోదర్, గంగాధర్, రమణమ్మ, మల్లమ్మ, ఈశ్వరమ్మ, శాంతమ్మ, రమాదేవి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అరకొర పనులతో ఆగిన పాళ్లూరు గ్రామ సచివాలయ నిర్మాణం





**ప్రారంభానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం**

**కంబదూరు మే 24:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** మండల పరిధిలోని అరకొర పనులతో ఆగిపోయిన పాళ్లూరు గ్రామ సచివాలయ భవనం ప్రజలకు దిష్టిబొమ్మలా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పాళ్యూరు గ్రామానికి గత ఏడు సంవత్సరాల క్రితం గ్రామ సచివాలయం మంజూరైనప్పటికీ ఇప్పటికీ భవనం పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలకు అందాల్సిన సేవలు అందడం లేదని ఆరోపిస్తున్నారు. అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పంచాయతీ స్థాయిలో ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి భవనాల నిర్మాణాలు ప్రారంభించినప్పటికీ, పాళ్యూరు గ్రామ సచివాలయం మాత్రం నత్తనడకన సాగి మధ్యలోనే నిలిచిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం భవనంలో కేవలం ప్లాస్టింగ్ కొన్ని గదుల పనులు మాత్రమే జరిగి మిగిలిన పనులు పూర్తికాక నిరుపయోగంగా మారిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎవరూ పట్టించుకోకపోవడంతో "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా పనులు నిలిచిపోయాయని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇదే ప్రాంగణంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం పనులు పూర్తయినప్పటికీ దానిని కూడా వినియోగంలోకి తీసుకురావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసిన భవనాలు ఉపయోగం లేకుండా ఉండటం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాలూరు గ్రామ సచివాలయం నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అదే విధంగా రైతు భరోసా కేంద్రాన్ని కూడా వెంటనే ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యమే లక్ష్యంగా మహిళలకు ప్రత్యేక ఫిట్‌నెస్ స్టూడియో

## బాపట్లలో ఘనంగా ప్రారంభోత్సవం



**బాపట్ల మే 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళల ఆరోగ్యం, శారీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసాన్ని లక్ష్యంగా తీసుకుని ఏర్పాటు చేసిన హ్యాపీ ఉమెన్స్ ఫిట్‌నెస్ స్టూడియో ఆదివారం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఫిట్‌నెస్ స్టూడియోను ప్రారంభించారు. ఆమెతో పాటు బాపట్ల తహసీల్దార్ ఎస్.కె. శాలిమా, ఎస్సై ఎస్.కె. నశ్రీన్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. కరుణ పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ప్రారంభ కార్యక్రమంలో మహిళల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు ఫిట్‌నెస్‌పై ఆసక్తి చూపుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధునిక జీవనశైలిలో మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా సమానంగా పట్టించుకోవాల్సిన అవసరం ఉందని ఆర్డీవో గ్లోరియా పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికే కాదు సమాజానికి కూడా బలమని ఆమె అన్నారు.ఇలాంటి ప్రత్యేక ఫిట్‌నెస్ కేంద్రాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని, మహిళలు ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని సూచించారు. హ్యాపీ ఉమెన్స్ ఫిట్‌నెస్ స్టూడియోలో మహిళలకు అనుకూలంగా ప్రత్యేక వ్యాయామ పరికరాలు, ఫిట్‌నెస్ ట్రైనింగ్, ఆరోగ్య సూచనలు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. భద్రతతో కూడిన వాతావరణంలో మహిళలు సౌకర్యవంతంగా వ్యాయామం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళలు, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, ఫిట్‌నెస్ అభిమానులు పాల్గొన్నారు. ఒకే వేదికపై పలువురు మహిళా అధికారులు పాల్గొని స్టూడియోను ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఆరోగ్య చైతన్యానికి ఇది మంచి ఆరంభమని పలువురు అభిప్రాయపడ్డారు.

## ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదులో భాగస్వామి కావాలి..

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజూరాబాద్ :** సభ్యత్వ నమోదులో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సభ్యత్వ నమోదుపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ గ్రామం, ప్రతీ బూత్ స్థాయికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండలం, జమ్మికుంట మండలం, కమలాపూర్ మండలం, వీణవంక మండలం, ఇల్లంతకుంట మండలం, హుజురాబాద్ పట్టణ, జమ్మికుంట పట్టణానికి చెందిన పార్టీ సమన్వయ కమిటీ పాల్గొన్నారు.

## జాఫర్‌ఖాన్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..

## గ్రామస్తుల అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం



**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పంట పొలాల్లో కొయ్యకాలుకు మంట పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి వరి పొలాలంతా వ్యాపించాయి. సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంవైపు, గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లవైపు భారీ గా మంటలు చెలరేగాయి. దీంతో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అటువైపు ఫైర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. రెండు ఫైర్ ఇంజన్లతో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉండి మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు ట్రాక్టర్ల సహాయంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చుట్టు మట్టి కుప్పలు పోసి మంటలు రాకుండా చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, మోటార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈరవేన లస్మమ్మ కు చెందిన పూరి గుడిసెకు నిప్పంటుకుంది. వెంటనే మంటలను ఆర్పివేయడంతో పాక్షికంగా దగ్ధమైంది. రూ.లక్షల్లో ఆస్థినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్, గ్రామస్థులు కోరుతున్నారు.

## గీత కార్మికులకు నష్టపరిహారం

## చెల్లించాలి కొప్పుల : ఈశ్వర్



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తాటి వనాలు కాలిపోయిన నేపథ్యంలో గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ధర్మారం శివారులోని సలాంద్రి సమీపాన ఉన్న తాటి వనాలు అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న ఈశ్వర్ ఆదివారం కాలిన తాటి వనాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఎకరాలలోని తాటివనాలు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం బాధాకరమన్నారు. తాటి వనాలు కాలిపోవడంతోస్థానిక గీత కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు తగిన పరిహారం అందజేసి కాలిపోయిన తాటి వనాల స్థానంలో కొత్త వనాలను పెంచాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గీత కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉందని మాజీ సీఎం కేసీఆర్ 5 కోట్ల తాటివనాలను పెంచారని ఈశ్వర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ ధర్మారం పట్టణ తాజా మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, నాడెం శ్రీనివాస్, గాజుల రాజు, ఆవుల లత, కాంపల్లి అపర్ణ, గుజ్జేటి కనక లక్ష్మి, మార్క సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## కామాఖ్యా దేవి ఆలయంలో సూర్య-జ్యోతిక ప్రత్యేక పూజలు.. వైరల్ అవుతున్న స్టార్ కపుల్ ఫోటోలు

కోలీవుడ్‌లో అత్యంత అభిమానాన్ని సంపాదించిన జంటల్లో సూర్య--జ్యోతిక జంటకు ప్రత్యేక స్థానం ఉంది. తెరపై తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, నిజ జీవితంలోనూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితాన్ని, కెరీర్‌ను సమతూకంగా కొనసాగిస్తూ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ కెరీర్ పరంగా కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఇటీవల సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోగా, జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'సిస్టం' సినిమా కూడా మంచి స్పందనను అందుకుంది. వరుస విజయాలతో ఫుల్ హ్యాపీగా ఉన్న ఈ జంట తాజాగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లారు. దీనిలో భాగంగా సూర్య, జ్యోతిక కలిసి అస్సాంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్యా దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ కొన్ని ప్రత్యేక ఫోటోలకు పోజులిచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో సూర్య, జ్యోతిక ఎంతో సింపుల్‌గా, ప్రశాంతంగా కనిపించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఫోటోలను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఎవర్‌గ్రీన్ జంట", "సక్సెస్ తర్వాత దైవ దర్శనం చాలా మంచి విషయం", "ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు", "ఇదే నిజమైన పవర్ కపుల్" అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, సూర్య ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, జ్యోతిక కూడా పలు కీలక కథలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఒకవైపు సినీ ప్రయాణం, మరోవైపు కుటుంబ జీవితం రెండింటినీ సమతూకంగా కొనసాగిస్తున్న ఈ స్టార్ జంట మరోసారి వార్తల్లో నిలిచింది.



## రాయలసీమ యాసలో అఖిల్ కొత్త ప్రయోగం.. 'లెనిన్'తో భారీ హిట్‌పై ఫుల్ ఫోకస్!

అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రం ప్రత్యేకత ఏమిటంటే, కథ మొత్తం రాయలసీమ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనుండటం. ముఖ్యంగా చిత్తూరు ప్రాంత జీవనశైలి, అక్కడి పరిస్థితులు, స్థానిక సంస్కృతిని ప్రధానంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. కథలోని పాత్రల సహజత్వాన్ని ప్రేక్షకులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో దర్శకుడు యాసకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాచారం. సినిమాలో ప్రధాన పాత్రల సంభాషణలు పూర్తిగా రాయలసీమ యాసలోనే ఉండనున్నాయి. ముఖ్యంగా అఖిల్ పాత్రకు కూడా అదే తరహా డైలాగ్ డెలివరీ ఉండబోతోందట. టీజర్‌లో అఖిల్ వాయిస్ కొంత భిన్నంగా అనిపించినా, సినిమాలో మాత్రం ఆయన స్వరానికే రాయలసీమ యాసను జోడించేలా ప్రత్యేకంగా వర్క్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో ఎక్కువగా క్లాస్, అర్బన్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించిన అఖిల్‌కు ఇది పూర్తిగా కొత్త ప్రయోగంగా భావిస్తున్నారు. రాయలసీమ యాసలో డైలాగ్స్ చెప్పడం, స్థానిక భాషా శైలిని అలవాటు చేసుకోవడం వంటి అంశాలపై అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్-భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా వచ్చిందని, ముఖ్యంగా ఎమోషనల్ మరియు లవ్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. ఇక అఖిల్ ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

## 'హల్లల్లల్లో'తో సోషల్ మీడియాలో పెద్ది మేనియా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రమోషన్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, తొలి రెండు పాటలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచగా.. ఇప్పుడు మూడో సాంగ్ 'హల్లల్లల్లో' వచ్చి సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే వైరల్ అయిన ఈ పాట.. తాజాగా పూర్తి వీడియో విడుదల కావడంతో మెగా అభిమానుల్లో మరింత జోష్ నింపింది. భోపాల్‌లో జరిగిన 'పెద్ది కీ ఆవాజ్' ఈవెంట్‌లో ఈ పాటను గ్రాండ్‌గా లాంచ్ చేస్తారని అభిమానులు భావించారు. అయితే అక్కడ ఆడియో వెర్షన్ మాత్రమే విడుదల చేశారు. దీంతో పూర్తి వీడియో కోసం ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానులకు ఇప్పుడు మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. విడుదలైన కొద్ది సేపటికే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. "హల్లల్లల్లో... హల్లో హల్లల్లల్లో హల్లల్లో... బావ చీర చొక్కా చిక్కడిపోవాలో..." అంటూ సాగే లిరిక్స్ యూత్‌ను బాగా ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ టచ్‌తో పాటు మాస్ ఎనర్జీని కలిపి రూపొందించిన ఈ పాటలో రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన స్టైలిష్ స్టెప్పులు, రా అండ్ రస్టిక్ లుక్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ పాటకు ప్రముఖ రచయిత అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా, గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో ప్రత్యేకమైన ఫీల్ తీసుకొచ్చారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కంపోజ్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కెమిస్ట్రీ పాటకు మరో ప్లస్ పాయింట్‌గా నిలిచింది. ఇక 'పెద్ది' సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. 'చికిరి చికిరి', 'రయ్ రయ్ రా రా' పాటల నుంచి ట్రైలర్ వరకు ప్రతి అప్డేట్ అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా క్లైమాక్స్‌పై చిత్రబృందం పదే పదే ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు రూపొందించిన ఈ ముగింపు సన్నివేశం ప్రేక్షకులకు భారీ సర్‌ప్రైజ్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ప్రమోషన్స్ విషయంలో కూడా చిత్రబృందం ఎక్కడా తగ్గడం లేదు. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఈవెంట్లు నిర్వహిస్తూ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, విజయనగరం, హైదరాబాద్ నగరాల్లో వరుసగా భారీ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్లాన్ చేశారు.

## 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్!



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేం దుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

## బాక్సాఫీస్ వద్ద 'దృశ్యం 3' సునామీ..

**కేవలం 3 రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో మోహన్‌లాల్!**

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సెన్సేషనల్ డైరెక్టర్ జీతు జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థియేటర్లలోకి వచ్చిన కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం మూడో రోజు ముగిసే సమయానికి ఈ చిత్రం గ్లోబల్ వైడ్‌గా ఏకంగా రూ. 117.17 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే కాకుండా, మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యంత వేగంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిన రెండవ సినిమాగా సరికొత్త చరిత్ర లిఖించింది. బాక్సాఫీస్ లెక్కల విషయానికి వస్తే ఇండియాలో ఈ సినిమా ఇప్పటివరకు రూ. 40.60 కోట్ల నెట్ వసూలు చేయగా, మొదటి రోజుతో పోలిస్తే శని, ఆదివారాల్లో కలెక్షన్లు భారీగా పుంజుకున్నాయి. విదేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో ఓవర్సీస్ మార్కెట్‌లోనే ఏకంగా రూ. 70 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఎప్పటిలాగే మలయాళ వెర్షన్ రూ. 11.65 కోట్ల నెట్ కలెక్షన్లతో టాప్‌లో నిలవగా, తెలుగు, తమిళ, కన్నడ వెర్షన్లు కూడా మంచి వసూళ్లను సాధిస్తున్నాయి. మిశ్రమ సమీక్షలు వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టిస్తుండటంతో కేరళలో దాదాపు 67% పైగా అక్యుపెన్సీతో థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ఈ ఘన విజయంపై మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, గడిచిన 13 ఏళ్లుగా జార్జ్‌కుట్టి కుటుంబంపై ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, నమ్మకానికి చేతులెత్తి మొక్కుతున్నానని అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరుంబావూర్ నిర్మించిన ఈ సినిమాలో మీనా, అన్సిబా, ఎస్తేర్ అనిల్ కీలక పాత్రలు పోషించారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,